Published from Eluru

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

లోపలి పేజీలో



## ప్రపంచ స్థాయిలో విశాఖ గుర్తింపుకి చంద్రబాబు కృషి చేస్తున్నారు

ఏలూరు ELURU

సంపుటి:01 | సంచిక:140 | శనివారం | మే 24, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.140 | Saturday | 24 May 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



# గుంటూరు కారమా మజాకనా...?

-బిల్డింగ్ బ్రోకర్ భార్గవ్ గాడి ఆటలకు అంతం లేదా...
-అవినీతి తిమింగలం గంధం ప్రసాద్ ఆనవాళ్లు ఇంకా ఉన్నాయా. .
-నేతి మాటలు ..నీతి లేని చేష్టలా...
-ఈ బ్రోకర్ గాడితో కారం కు ఉన్న లింకేంటీ...
-వట్టూరి వారి వీధి లో అక్రమ నిర్మాణాలకు నియమాలు లేవా...
-మార్వాడి గుడి ప్రక్కన ఉన్న మాయాజాలమేమిటీ...
-గుంటూరు కారం కు బ్రోకర్ బేరాలు బాగా కుదిరాయా...
-ప్లానింగ్ సెక్రెటరి పక్కాగా ప్లాన్ అమలు చేసారా...ప్లాన్ వేశాడ...
-బ్రోకర్ తో బాయి భాయి అనుకున్నారా...
-అసలీ బ్రోకర్ గాళ్ల కు బిల్డింగ్ తో సంబందం మేమిటీ...
-మున్సిపల్ అధికారుల కళ్లకు మబ్బులు కమ్మాయా...
-ఈ అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేదేవరు...
-గుంటూరు కారం.. బ్రోకర్ చేసిన పనేంటీ...

(రామమోహన్ రెడ్డి)

కంచె చేను మేసిందన్న చందంగా బెజవాడ కార్పొ రేషన్ అధికారుల తీరు ఉంది. అక్రమ కట్టడాలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాల్సిన అధికారులే తమ అడ్డగోలు తనానికి అడ్డంగా బ్రోకర్లను నియమించుకుని భారీ దోపిడీకి పాల్పడుతున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల వేతనాలు ప్రభుత్వం ద్వారా తీసుకుంటూ కూడా అక్రమ వసూళ్ల పై ఆశ చావక అడ్డగోలు నిర్మాణాలకు

మిగతా 2లో



## ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసేది పాకిస్థాన్

### - ఆపరేషన్ సిందూర్‌తో ఆ విషయం తెలిసిపోయింది: అమిత్ షా

న్యూఢిల్లీ: భారత్‌లో ఉగ్రవాదం పూర్తిగా పాకిస్థాన్ స్పాన్సర్ చేసినదే అనే వాస్తవాన్ని 'ఆపరేషన్ సిందూర్' బయటపెట్టిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో బీఎస్ఎఫ్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుందని, పాక్ దుష్ట కార్యకలాపాలను అడ్డుకుందని తెలిపారు. ఢిల్లీలో బీఎస్ఎఫ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో

## ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధిలో ముందున్నాయ్

### - మా ప్రభుత్వ లక్ష్యం అదే : ప్రధాని మోదీ




న్యూఢిల్లీ: ఈశాన్య రాష్ట్రాలు ఎప్పుడూ లేనంతంగా పురోగమిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వాటి అభివృద్ధి పథాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించుకుందని చెప్పారు. ఈశాన్య ప్రాంత వైవిధ్యమే దాని అతిపెద్ద బలం అని, ఈ ప్రాంతం అభివృద్ధి మార్గంలో ముందు వరుసలో నిలుస్తోందన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీ 'రైజింగ్ నార్త్ ఈస్ట్ ఇన్వెస్టర్స్ సమ్మిట్'లో ప్రసం గించారు. ఈ ఈవెంట్‌కు ఈశాన్య రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు వురు కేంద్ర మంత్రులు, అధికారులు, దౌత్యవేత్తలతో పాటు తదితరులు హాజరయ్యారు.గతంలో ఈశాన్య ప్రాంతం అంటే బాంబులు, తుపాకులు, రాకెట్లకు మారుపేరుగా ఉండేదని, దానివల్ల యువత చాలా అవకాశాలు కోల్పోయారని నరేంద్ర మోదీ అన్నారు. అయితే గత దశాబ్ద కాలంలో నార్త్‌ఈస్ట్ యువత హింసను వదిలిపెట్టారని తెలిపారు.

మిగతా 2లో

## సుప్రీంకోర్టులో ఈ పద్ధతి మారాలి: జస్టిస్ అభయ్ ఓకా



న్యూఢిల్లీ:సుప్రీంకోర్టు పనితీరులో మార్పులు రావాల్సిన అవసరం ఉందని జస్టిస్ అభయ్ ఓకా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం సుప్రీంకోర్టు అంతా ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) కేంద్రబిందువుగా నడుస్తోందని వ్యాఖ్యానించారు. శుక్రవారం తన పదవీ విరమణ సందర్భంగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జస్టిస్ అభయ్ ఓకా ప్రసంగిస్తూ, న్యాయవ్యవస్థలో పలు సంస్కరణల ఆవశ్యకతను నొక్కిచెప్పారు.సుప్రీంకోర్టుతో పోలిస్తే హైకోర్టులు మరింత ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేస్తాయని జస్టిస్ ఓకా అభిప్రాయపడ్డారు. "హైకోర్టులు కమిటీల ద్వారా పనిచేస్తాయి, కానీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కేంద్రంగా నడుస్తోంది.

మిగతా 2లో

## ఏపీలో మళ్లీ కరోనా కలకలం... కడప జిల్లాలో కేసు నమోదు



75 ఏళ్ల వృద్ధురాలికి కరోనా పాజిటివ్..
ప్రజలను అప్రమత్తం చేసిన వైద్య, ఆరోగ్య శాఖ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. తాజాగా కడప జిల్లాలో ఓ వృద్ధురాలికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ కావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమై, ప్రజలకు కీలక మార్గదర్శకాలను విడుదల చేసింది.నంద్యాల జిల్లా చాగలమర్రికి చెందిన 75 ఏళ్ల వృద్ధురాలు తీవ్ర జ్వరంతో బాధపడుతూ కడపలోని

మిగతా 2లో

## కేంద్ర మంత్రి రాజ్ నాథ్ తో నా సమావేశం అద్భుతంగా సాగింది

ఢిల్లీలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సీఎం చంద్రబాబు భేటీ
భారత రక్షణ, ఏరోస్పేస్ రంగంలో ఏపీని కీలక కేంద్రంగా మార్చే ప్రణాళికపై చర్చ
థీమాటిక్ డిఫెన్స్ హబ్‌లు, డీఆర్‌డీఓ అనుబంధ కేంద్రాలపై ప్రతిపాదన
ఆత్మనిర్భర్ భారత్ లక్ష్య సాధనకు ఏపీ కట్టుబడి ఉందని వెల్లడి
కేంద్ర మంత్రి సానుకూల స్పందన, పూర్తి మద్దతుపై చంద్రబాబు హర్షం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ఆంధ్రప్రదేశ్‌ను భారత రక్షణ, ఏరోస్పేస్ రంగాల భవిష్యత్తుకు ఒక మూలస్తంభంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో, ఆయన నేడు ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ముఖ్యంగా రక్షణ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలిపేందుకు రూపొందించిన సమగ్ర ప్రణాళికపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు.కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో జరిగిన సమావేశం అద్భుతంగా, ఫలవంతంగా సాగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. భారతదేశాన్ని రక్షణ రంగంలో స్వావలంబన దిశగా నడిపించే 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో థీమాటిక్ డిఫెన్స్ హబ్‌ల ఏర్పాటు, డీఆర్‌డీఓ (రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ) అనుబంధ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఉత్కృష్టతా కేంద్రాలు) స్థాపన వంటి ప్రతిపాదనలను కేంద్ర మంత్రి ముందు ఉంచినట్లు చంద్రబాబు వివరించారు.వీటితో పాటు, రాష్ట్రంలో వ్యూహాత్మక మౌలిక సదుపాయాల కల్పన, విధానపరమైన నూతన ఆవిష్కరణల ద్వారా రక్షణ, ఏరోస్పేస్ పరిశ్రమలకు ఆంధ్రప్రదేశ్‌ను

మిగతా 2లో

ప్రజాభూమి

## టీటీడీ 'డయల్ యువర్ ఈవో' మే 24న..

ప్రజాభూమిప్రతినిధి,తిరుమల-


తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భక్తులతో నేరుగా మాట్లాడేందుకు మరోమారు వేదికను సిద్ధం చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులు తమ అభిప్రాయాలను, సలహాలను, సమస్యలను నేరుగా టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈవో) దృష్టికి తీసుకువచ్చేందుకు వీలుగా ఏర్పాటు చేసిన 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం మే 24, 2025న జరగనుంది.ఈ కార్యక్రమం మే 24వ తేదీ, శనివారం ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో నిర్వహిస్తారు. టీటీడీ ఈవో జె. శ్యామలరావు ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొని, భక్తుల నుండి ఫోన్ ద్వారా అందే సూచనలను, అభిప్రాయాలను స్వీకరిస్తారు. టీటీడీ సేవలు, యాత్రికుల సౌకర్యాలు, ఇతర నిర్వహణాపరమైన అంశాలపై భక్తులు తమ అమూల్యమైన సలహాలను ఈవోకు నేరుగా తెలియజేయవచ్చు. కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తులు 0877-2263261 అనే టెలిఫోన్ నంబర్‌కు డయల్ చేసి తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. ఈ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ (ఎస్వీబీసీ) ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

# సంపాదకీయం

## అమ్మ కదా.. అదే వ్యథ..!







అక్కడ అసువులు
బాసినది సైనికుడే కానీ..
తీవ్రవాదే గానీ..నక్సలైటే
అవనీ..ఇక్కడ పగిలేది
ఒక అమ్మ గుండె..బిడ్డ
చేరేది ఏ లోకమైనాఆ
గేదా మాతృమూర్తి
గర్భశోకం..!ఇదిగో
చూడక్కడఒక అమ్మ
ఏడుస్తుందిపొగిలిపొ
గిలి..అయితే అంత
శోకంలో ఆ తల్లి
మోమున ఉట్టిపడుతున్న
గర్వం..ఎదురుగా
నిర్జీవంగా పడి ఉన్నా
తన జీవిత సర్వం..నా
కొడుకు సైనికుడై..వీరమ
రణం పొంది మాకూ
దేశానికీ పేరు
తెచ్చిమామూలు మాత
తననువీరమాతగా
నిలుపుతూ..విజయ
గర్వంతో తుది వీడ్కోలు
తెలుపుతూ..!
అరెరె...తీవ్రవాది
ఇంటఎక్కడిదా
తృప్తి..అమ్మా నాన్నల
కంట ఆ దీప్తి అటు బిడ్డ
పోయినాడని
బాధఅయ్యో ఇలా
పోయాడనితీరని
దుగ్ధ..అర్థమే లేని ఆ
మరణం..అమ్మకి
గర్భశోకమే కాదుకడు
పులో ఆరని చిచ్చూ
మిగల్చదా..!
ఇక్కడ పోలీసు కాల్పుల్లో
అసువులు బాసిన
నక్సలైటు కొంపలోఅదో
రకం ఆవేదన..చిన్నప్పటి
నుంచి నేర్చిన
చదువు..ఒంట్లో
నరనరానా వ్యవస్థపైనిం
డిన నిరసనకాదనుకుంది
సర్కారు
కొలువు..ఎప్పుడు చదివా
డోఎర్ర సిరాతో రాసిన
సాహిత్యంఎక్కడ
విన్నాడో అన్నల
పిలుపు..వద్దు వద్దురా
అన్న అమ్మ వేడుకోలు
ఎక్కేనా ఆ బుర్రకితిరుగు
బాటు తిమ్మిరి సోకిన ఆ
పుర్రెకి..అడవి చేరి
తుపాకి పట్టిఏడ
తిరిగాడో..ఏమి
సాధించాడో..ఇప్పుడిలా
అమ్మ చెంత చేరినాడు
శవమై..ఒంటి నిండా
తుపాకి గుండ్లతో...
గుండె పగిలేలా
అమ్మ రోదన
అప్పుడు చైతన్య
మనుకుని
వెళ్లినప్పుడూ..ఇప్పుడు
అచేతనుడైతిరిగి
చేరినప్పుడూ..దేశానికి
ద్రోహి అనుకున్నాఅ
మ్మకి కొడుకేగా..!

-ఈఎస్కె,జర్నలిస్ట్

## గుంటూరు కారమా మజాకనా...?

మొదటిపేజీ తరువాయి

అనుమతులు ఇస్తూ లోపాయకారి ఒప్పందాలు చేసుకుని అప్పనంగా దోచుకుని తినడానికి ఏమాత్రం వెనుకాడడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నా కూడా అవేమి పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ప్రజలు అసహ్యపడుతున్నారు.బెజవాడ లోని పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ని వట్టూరి వారి వీధి, చలమరాజు వీధి, దలవాయి సుబ్బయ్య పాఠశాల ప్రక్క వీధిలో జరుగుతున్న నిర్మాణాల అనుమతులు బిల్డింగ్ బ్రోకర్ భార్గవ్ నేతృత్వంలోఇచ్చారని పట్టణ ప్రణాళిక విభాగం లోని కొంతమంది కింది స్థాయి సిబ్బంది చెప్పకనే చెప్పు కొస్తున్నారు.ఈ బిల్డింగ్ బ్రోకర్ నిర్మాణ దారుల నుండి భారీగా ముడుపులు రాబట్టి నీకింత నాకింత అనే విదంగా టిపిఓ, బిల్డింగ్ ఇన్స్పెక్టర్ లకు వాటాలు చెల్లించి అడ్డగోలు నిర్మాణాలు దగ్గరుండి చేయిస్తున్నట్లు అక్కడ గుసగుసలు వినిపిస్తున్నాయి.

పేరుకు నేతాజీ ఉన్నా ఈ నీతి లేని పనుల్లో వాటాలు తీసుకుని టిపిఓ కూడా కొంతముట్టజెప్పి తనకెందుకులే అన్న ధోరణిలో ఉన్నారనే బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఎవరయితే బిల్డింగ్ బ్రోకర్ భార్గవ్ ఉన్నాడో అతనే అధికారులకు లంచాలు పడేసామని ఎవరు ఎన్ని రకాల ఫిర్యాదులు చేసినా పట్టించుకునే వారు ఉండరని అక్కడక్కడ గొప్పలు చెప్పుకుంటున్నా రనే విషయాలు బైటికి వస్తున్నాయి.ఇలాంటి అధికార వ్యవస్థ ఉండగా అక్రమ కట్టడాలు ఎలా అగుతాయని అక్కడి ప్రజల నుండి విమర్శలు వచ్చిపడుతున్నాయి.

ఇప్పటికయిన ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కట్టడాలు కూల్చి పై ఆరోపణల్లో నిజం లేదని నిరూపిస్తారా అబ్బే అవేమి పట్టించుకోకుండా ఉంటారా అన్నది వేచిచూడాలి మరి.

## ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేసేది పాకిస్థాన్

మొదటిపేజీ తరువాయి

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బలమైన రాజకీయ సంకల్పం, నిఘా సంస్థలు అందించిన కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల అద్భుత ప్రదర్శన వల్లే ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయ్యిందని అమిత్ షా కొనియాడారు. భారత్ అనేక దశాబ్దాలుగా పాకిస్థాన్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటోందన్నారు. 2014కి ముందు దేశంలో చాలా ఉగ్రదాడుల జరిగినా, పాక్‌కు సరైన సమాధానం ఇవ్వలేదని విమర్శించారు."దేశం మొత్తం సాయుధ దళాలు, బీఎస్ఎఫ్ పట్ల గర్వంగా ఉంది. ఉద్రిక్తతల సమయంలో బీఎస్ఎఫ్ సరిహద్దును వదిలి వెళ్లలేదు. దేశ భద్రతలో బీఎస్ఎఫ్ పాత్ర ప్రశంసనీయం. బంగ్లాదేశ్‌తో సహా అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటంలో బీఎస్ఎఫ్ పాత్ర ఉంది. 1965-2025 వరకు దేశ ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలు అర్పించిన 2,000 మందికి పైగా సరిహద్దు గార్డులకు సెల్యూట్ చేస్తున్నా. ఆపరేషన్ సిందూర్ సమయంలో స్వదేశీ రక్షణ ఆయుధాల విజయాన్ని చూశాం. మోదీ నాయకత్వంలో స్వావలంబన వైపు కదులుతామని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. పాకిస్థాన్, బంగ్లాదేశ్ తాలుక రెండు ముఖ్యమైన సరిహద్దులను బీఎస్ఎఫ్ కాపాడుతుంది" అని అమిత్ షా తెలిపారు.

## ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధిలో ముందున్నాయ్

మొదటిపేజీ తరువాయి

తమ ప్రభుత్వం ఉగ్రవాదం, నక్సలిజాన్ని ఉపేక్షించడం లేదన్నారు.కాగా, ఈశాన్య ప్రాంతాన్ని అవకాశాల భూమిగా చేయడం, జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం లక్ష్యంగా ఈ శిఖరాగ్ర సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దీనివల్ల కీలక వాటాదారులు, ఇన్వెస్టర్లు, విధాన రూపకర్తలను ఒకే వేదిక వస్తారని చెప్పారు. పలు రోడ్‌షోలు, రాష్ట్ర స్థాయి రౌండ్ టెబుల్ సమావేశం వంటి ప్రీ-సమిట్ కార్యక్రమాల తర్వాత ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిఖరాగ్ర సమిట్‌లో మంత్రుల సమావేశాలు, బిజినెస్ టు గవర్నమెంట్ సెషన్స్, బిజినెస్ టు బిజినెస్ మీటింగ్స్- పాలసీ ఎగ్జిబిషన్లు వంటి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వా కార్యక్రమాలు ఉంటాయని అధికారులు తెలిపారు.

కీలక రంగాలపైనే ఫోకస్!

పర్యటకం, వ్యవసాయ-ఆహార ప్రాసెసింగ్ అనుబంధ రంగాలు, వస్త్రాలు, చేనేత, హస్తకళలు, ఆరోగ్య సంరక్షణ, విద్య, నైపుణ్యాభివృద్ధి, సమాచార సాంకేతికత- సమాచార సాంకేతికత ఆధారిత సేవలు, మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్స్, ఇంధనం, వినోదం, క్రీడా రంగాల్లో పెట్టుబడులను ప్రోత్సహించడంపై ఈ సమిట్ ప్రధానంగా దృష్టి సారించింది.

## కేంద్ర మంత్రి రాజ్ నాథ్ తో నా సమావేశం అద్భుతంగా సాగింది

మొదటిపేజీ తరువాయి

ఒక ఆకర్షణీయ గమ్యస్థానంగా మార్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ప్రోత్సాహకరమైన స్పందన, మద్దతు పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతికి, ముఖ్యంగా యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు ఎంతగానో దోహదపడుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో చంద్రబాబు భేటీ

### రాష్ట్రానికి రూఫ్‌టాప్ సోలార్ సామర్థ్యం కేటాయించాలని విజ్ఞప్తి

### సమావేశం ఫలప్రదమైందని ఏపీ ముఖ్యమంత్రి ట్వీట్

### ఏపీలోని ప్రతి నియోజకవర్గంలో 10,000 రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లు



### 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ప్రయోజనం కల్పించడమే లక్ష్యమని ప్రకటన

ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ సామర్థ్యాన్ని కేటాయించాలని కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ సర్కారు విజ్ఞప్తి చేసింది. దీనిపై కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి ప్రతిపాదనలు అందించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషితో సమావేశం ఫలప్రదమైందని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాల నివాసాల్లో సౌర వెలుగులు నింపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు.రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ యూనిట్లను పెద్ద ఎత్తున నెలకొల్పడం ద్వారా ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించడంతో పాటు, పర్యావరణ హితమైన ఇంధనాన్ని ప్రోత్సహించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఆయన చెప్పారు. ఒక్కో నియోజకవర్గంలో 10 వేల యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశామని వివరించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ఉచిత విద్యుత్ యోజన కింద రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వెనుకబడిన తరగతుల (బీసీ) వినియోగదారులకు సబ్సిడీపై రూఫ్‌టాప్ సోలార్ యూనిట్లను అందుబాటులోకి తీసుకురావాలని కూడా కేంద్రానికి ప్రతిపాదించామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ అధికారుల బృందం పాల్గొన్నారు.

## ఏపీలో మళ్లీ కరోనా కలకలం... కడప జిల్లాలో కేసు నమోదు

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్)లో చేరారు. అక్కడ వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో ఆమెకు కరోనా సోకినట్లు నిర్ధారించారు. దీంతో వెంటనే ఆమెను ఆసుపత్రిలోని ప్రత్యేక వార్డుకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వారు పేర్కొన్నారు.

రాష్ట్రంలో కరోనా కేసులు క్రమంగా పెరుగుతున్నాయని వస్తున్న నివేదికల నేపథ్యంలో, ప్రజారోగ్యం దృష్ట్యా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు పలు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రార్థనా సమావేశాలు, సామాజిక సమావేశాలు, వేడుకలు, పార్టీలు, ఇతర సామూహిక కార్యక్రమాలను వీలైనంతవరకు వాయిదా వేసుకోవడం మంచిదని సూచించింది.

రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాలు వంటి రద్దీ ప్రదేశాల్లో ప్రజలు తప్పనిసరిగా కొవిడ్ నిబంధనలు పాటించాలని స్పష్టం చేసింది. ముఖ్యంగా జనం ఎక్కువగా ఉండే చోట మాస్కులు ధరించడం తప్పనిసరి అని పేర్కొంది. జ్వరం, చలి, దగ్గు, తీవ్రమైన అలసట, గొంతు నొప్పి, రుచి లేదా వాసన తెలియకపోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, ముక్కు కారడం లేదా దిబ్బడ వేయడం, వికారం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీపంలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 24 గంటలూ పనిచేసే ల్యాబ్‌లను సిద్ధంగా ఉంచాలని, అవసరమైన టెస్టింగ్ కిట్లు, మాస్కులు, పీపీఈ కిట్లు, ట్రిపుల్ లేయర్ మాస్కులను తగినంత నిల్వ ఉంచుకోవాలని వైద్య అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కరోనా వ్యాప్తిని అడ్డుకోవడానికి ప్రజలందరూ సహకరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, ప్రభుత్వ సూచనలను తప్పక పాటించాలని వైద్య ఆరోగ్య శాఖ కోరింది.

## సుప్రీంకోర్టులో ఈ పద్ధతి మారాలి: జస్టిస్ అభయ్ ఓకా

మొదటిపేజీ తరువాయి

ఇది మారాలి. నూతన సీజేఐ (జస్టిస్ బీఆర్ గవాయ్) ఆధ్వర్యంలో ఈ మార్పును మీరు చూస్తారు" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పారదర్శకత విషయంలో మాజీ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా (మే 13న పదవీ విరమణ చేశారు) తీసుకున్న చర్యలను జస్టిస్ ఓకా ప్రశంసించారు. "జస్టిస్ ఖన్నా పారదర్శకత మార్గంలో మనల్ని ముందుకు తీసుకెళ్లడం చాలా సంతోషంగా ఉంది. సుప్రీంకోర్టులోని ప్రతి న్యాయమూర్తిని విశ్వాసంలోకి తీసుకుని ఆయన నిర్ణయాలు తీసుకున్నారు. ఇక జస్టిస్ గవాయ్ రక్తంలోనే ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయి" అని ఆయన అన్నారు.న్యాయవ్యవస్థలో అగ్రస్థానంలో ఉన్న సుప్రీంకోర్టు, హైకోర్టులు విచారణ కోర్టులను (ట్రయల్ కోర్టులు) నిర్లక్ష్యం చేస్తున్నాయని జస్టిస్ ఓకా ఆవేదన వ్యక్తం చేశారు. "మన విచారణ, జిల్లా కోర్టులలో చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. విచారణ కోర్టును ఎప్పుడూ సబార్డినేట్ కోర్టు అని పిలవకండి. ఇది రాజ్యాంగ విలువలకు విరుద్ధం. 25 ఏళ్లుగా అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయి. అలహాబాద్ వంటి కోర్టులు సగం సంఖ్యతో పనిచేస్తున్నాయి. 20 ఏళ్ల తర్వాత ఒకరికి శిక్ష విధించడం చాలా కష్టమైన పని" అని ఆయన పేర్కొన్నారు.

న్యాయమూర్తి పదవే జీవితం

తన న్యాయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, పదవీ విరమణ గురించి చాలా మంది తనను అడిగారని జస్టిస్ ఓకా తెలిపారు. "న్యాయమూర్తులకు న్యాయం చేసే స్వేచ్ఛ ఉంటుంది. మీరు న్యాయమూర్తిగా లేనప్పుడు ఆ స్వేచ్ఛ ఉండదు. 21 ఏళ్ల తొమ్మిది నెలల పాటు మూడు రాజ్యాంగ కోర్టులలో న్యాయమూర్తిగా పనిచేసిన తర్వాత, న్యాయమూర్తి పదవే జీవితం అవుతుంది, జీవితమే న్యాయమూర్తి పదవి అవుతుంది" అని ఆయన భావోద్వేగంగా అన్నారు.

ఆర్థికంగా మరింత లాభదాయకమైన వృత్తిని వదిలి న్యాయమూర్తి అయినందుకు తనకు ఎలాంటి విచారం లేదని ఆయన స్పష్టం చేశారు. "విజయవంతమైన న్యాయవాది న్యాయమూర్తి అయినప్పుడు, వారు త్యాగం చేశారని అంటారు. నేను దీనిని అంగీకరించను. మీరు న్యాయవ్యవస్థలో చేరినప్పుడు, ఆ ఆదాయం రాకపోవచ్చు, కానీ మీకు లభించే పని సంతృప్తి ఒక న్యాయవాది ఆదాయంతో పోల్చలేనిది" అని ఆయన వివరించారు. "ఒకసారి మీరు న్యాయమూర్తి అయితే, రాజ్యాంగం, మనస్సాక్షి మాత్రమే మిమ్మల్ని నడిపిస్తాయి. న్యాయమూర్తిగా నా సుదీర్ఘ ప్రస్థానంలో, నేను ఎప్పుడూ భిన్నాభిప్రాయ తీర్పు ఇవ్వలేదు" అని జస్టిస్ ఓకా తెలిపారు.

# ఏపీలో మళ్ళీ కరోనా టెన్షన్ తప్పదా?

## విశాఖ, కడపలో పాజిటివ్ కేసులు నమోదు.

ప్రజా భూమి ప్రతినిధి విశాఖపట్నం.

మళ్లీ కరోనా టెన్షన్.. ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు విశాఖ, కడపలో పాజిటివ్ కేసు నమోదు వైద్య ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు జారీ..కరోనా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ప్రార్థన సమావేశాలు, సామాజిక సమావేశాలు, పార్టీలు, ఇతర కార్యక్రమాలు వాయిదా వేసుకోవాలని సూచన. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, విమానాశ్రయాల్లో కోవిడ్ నిబంధనలు పాటించాలి. ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా వాడాలి. జ్వరం లేదా చలి, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కావడం లేదా ముక్కుదిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. ఆరోగ్యశాఖకు చెందిన 24 గంటలు పని చేసే ల్యాబ్‌ల్లో మాస్కులు, పీపీఈ కిట్ ట్రిబుల్ లేయర్ మాస్కులను తగిన పరిణామంలో ఉంచుకోవాలి.

# 20 పడకలతో విమ్స్ లో కోవిడ్ వార్డు సిద్ధం

**-అందుబాటులోకి కోవిడ్ రాపిడ్ కిట్స్, మందులు**

**-కొత్త కోవిడ్ వైరస్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి**

**- విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు**



ప్రజా భూమి విశాఖపట్నం:

మూడేళ్ల కిందట ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మరో రూపాంతరం చెంది విజృంభిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైందని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు తెలిపారు.. సరికొత్త వేరియంట్ జెఏన్ 1, ఎల్ ఎఫ్ 7, ఎన్ బి 1.8 ఆందోళన కలిగిస్తున్న తరుణంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు విమ్స్ ఆస్పత్రిలో 20 పడకలతో ప్రత్యేక వార్డు సిద్ధం చేసినట్లు తెలిపారు. నగరంలో ఒక కేసు నమోదు కావడంతో కోవిడ్ వైద్య పరీక్షల నిమిత్తం రాపిడ్ కిట్లను కూడా అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు.. రాపిడ్ కిట్ లో పాజిటివ్ అని వస్తే వెంటనే ఆర్టిపిసిఆర్ పరీక్షలకు పంపించి కోవిడ్ నిర్ధారణ చేయనున్నట్లు తెలిపారు.. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా కోవిడ్ రోగులకు వైద్యం అందించేందుకుగాను వైద్యులకు సిబ్బందికి పిపి కిట్లను.. రోగులకు అవసరమైన మందులను సమకూర్చుకోవడం జరిగిందన్నారు.. కోవిడ్ కొత్త వేరియంట్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. భౌతిక దూరం పాటిస్తూ సామూహిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కోరారు.. వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఇళ్లకే పరిమితం అవ్వాలన్నారు.. అత్యవసరం మినహా సరదాల కోసం బయట తిరగరాదన్నారు.. మాస్కుల వినియోగం ,నిరంతరం శానిటేషన్ చేసుకోవడం తప్పనిసరి అని సూచించారు...

# దువ్వాడ రైల్వే స్టేషన్లో డిఆర్ఎం తనిఖీలు

ప్రజాభూమి విశాఖపట్నం



వాల్తేరు డివిజన్ రైల్వే జనరల్ మేనేజర్ (డిఆర్ఎం) లలిత్ బోహ్రా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్-1 కె. సందీప్ బృందం తూర్పు తీర రైల్వే దువ్వాడ స్టేషన్లో అమృత భారత్ పథకం క్రింద జరుగుతున్న పునరాభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ప్రధాన రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని పరిశీలించి, ప్లాటుఫారమ్-1 వద్ద భవన నిర్మాణం, 12అడుగుల వెడల్పుగల ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు, సుందరీకరణ, ప్లాటుపారమ్4 వైపు ఉన్న రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి ప్లాటుపారమ్పై ఉన్న దుకాణదారులతో సంభాషించారు. ఈ సందర్భంగా జడ్ఆర్యూసిసి సభ్యుడు కంచుమూర్తి ఈశ్వర్, దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాషువా, కామేశ్వరరావు డిఆర్ఎం, సీనియర్ డిసిఎం-1లను ఘనంగా సత్కరించి వినతి పత్రం సమర్పించారు. 1. విశాఖ- తిరుపతి విశాఖపట్నం ఎసి డబుల్ డెక్కర్ రాత్రి ఎక్స్ ప్రెస్ ట్రైన్ నం.22707-08లో తాత్కాలికంగా లేదా శాస్వతంగా 2ఎసి, 3ఎసి, 3ఇ కోచ్లను చేర్చాలని, 2. దువ్వాడ రైల్వే స్టేషన్లో కోచ్లకు నీటి సరఫరా సౌకర్యం కల్పించడం, కోచ్ నిర్వహణ సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. బౌద్ధకొండ ప్రాంతంలో నీటి సరఫరాతో పచ్చదనం పెంపకం, పిఎఫ్ 4 వద్ద లోకాస్ట్ దుఖాణాల ఏర్పాటు, రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సర్కిల్ సుందరీకరణపై డిఆర్ఎం అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఆర్ఎంతో పాటు కె.సందీప్, ఆర్పిఎఫ్ సర్కిల్ ఇనస్పెక్టర్ రమణ, దువ్వాడ సీనియర్ డివిజనల్ ఇంజనీర్(సౌత్) సాయినువాబ్నాథ్, ఐఒడబ్ల్యూ శ్రీనివాసులు, రవికిరణ్, ఎలక్ట్రికల్ డి.వి.రమణ, ఎం.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు.దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్, మానవ వికాస్: మానవత, స్పందన చేయూత ఫౌండేషన్, లయన్స్ క్లబ్, సత్యసాయి సమితి, ఇతరులు ప్రపంచ పర్యావరణ దినోత్సవవం ప్రచార సందర్భంగా ఈ నెల 25 ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహించే ర్యాలీ, స్వచ్ఛ భారత్ కార్యకలాపాలకు కె.సందీప్ సీనియర్ డిజియం1 అనుమతి ఇచ్చారు.

# మల్ల విజయప్రసాద్ మనసున్న మంచి ప్రజానాయకుడు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్

ప్రజా భూమి విశాఖపట్నం



మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత మల్ల విజయ్ ప్రసాద్ మనసున్న మంచి ప్రజా నాయకుడని, ప్రజల మధ్య నుంచి ఎదిగిన మనిషి అని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి.రామ్ అన్నారు. శుక్రవారం మల్ల నివాసంలో కలిసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మనిషిగా ఆయన కు మంచి పేరు ఉందన్నారు. వేలాది మంది అభిమానులు స్వచ్ఛందంగా వచ్చి ఆయనను అభినందించడం, శుభాకాంక్షలు తెలపడం చూస్తే ప్రజలకు ఆయన పట్ల ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందన్నారు. స్వచ్ఛమైన రాజకీయ నాయకుడని, ఆయన నాయకత్వం ఈ ప్రాంతానికి అవసరమన్నారు. కొంత మంది కుహన రాజకీయవేత్తలు సొంత డబ్బా, సొంత పబ్లిసిటీ చేసుకోవడం చూస్తున్నామన్నారు. అందుకు పూర్తిగా విరుద్ధం మల్ల విజయప్రసాద్ అని తెలిపారు. తమకు తామే ఫ్లెక్సీలు బ్యానర్లు అడుగున పెట్టించుకుని కొందరు రాజకీయ నాయకులు సొంత డబ్బా కొట్టుకుంటున్నారని బి.వి.రామ్ విమర్శించారు. పదవిలో లేకపోయినా మల్ల విజయ ప్రసాద్ కు ఆదరణ తగ్గలేదన్నారు. అందుకు నిదర్శనం పెద్ద ఎత్తున తరలివచ్చిన అభిమానులేనని పేర్కొన్నారు.

# నేరెళ్ల కోనేరు కాలనీలో కాలిన ట్రాన్స్ఫార్మర్ మార్పు

## జనసేన నాయకుడు డా. కందుల నాగరాజు గారి చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

ప్రజాభూమి విశాఖపట్నం



విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని నేరెళ్ల కోనేరు కాలనీలో రాత్రి పడిన భారీ వర్షానికి ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా దెబ్బతింది. ఈ కారణంగా కాలనీ మొత్తం కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు, గౌరవ కార్పొరేటర్ డా. కందుల నాగరాజు గారు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే ట్రాన్స్ఫార్మర్ మార్పుకు చర్యలు చేపట్టారు. ఈ క్రింద ఉన్న చిత్రాల్లో ట్రాన్స్ఫార్మర్ మార్చే పనులను పర్యవేక్షిస్తున్న నాగరాజు గారి చొరవ స్పష్టంగా కనిపిస్తోంది.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా డా. నాగరాజు గారిని స్థానికులు ప్రశంసలతో ముంచెత్తారు.

# యోగాంధ్రలో జిల్లాను నెం.1గా నిలుపుదాం

**- జిల్లాలో 10-15 లక్షల మందికి యోగా నేర్పే లక్ష్యంతో కార్యక్రమాలు**

**- దాదాపు 2,500 మంది యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకుంటాం**

**- గ్రామ, మండల, డివిజన్, జిల్లాస్థాయిలో రోజూ ప్రత్యేక కార్యక్రమాలు**

**- 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌తో థీమ్ ఆధారిత యోగాభ్యసన**

**- వ్యక్తిగత, గ్రూపు విభాగాల్లో యోగాపై పోటీల నిర్వహణ**

**- పోటీల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ప్రత్యేక కమిటీల ఏర్పాటు**

**- మీడియా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

వికసిత్ భారత్ స్ఫూర్తితో వెల్తీ, హెల్తీ, హ్యాపీ స్వర్ణాంధ్ర సాకారానికి పునాది పడేలా యోగాంధ్ర మాసోత్సవాలను ఈ నెల 21న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని.. మీడియాతో పాటు ప్రతి వర్గం సమష్టి భాగస్వామ్యంతో ఎన్‌టీఆర్ జిల్లాను యోగాంధ్రలో నెం.1గా నిలిపేందుకు కృషిచేద్దామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి థీమ్ ఆధారిత యోగాంధ్ర మాసోత్సవాలపై శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతాయని, కనీసం రెండుకోట్ల మందికి యోగాను నేర్పే లక్ష్యంతో వీటిని నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో దాదాపు 10 లక్షల నుంచి 15 లక్షల మందికి యోగాను నేర్పేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఇందుకోసం దాదాపు 2,500 మంది యోగా ట్రైనర్ల సేవలను ఉపయోగించుకోనున్నామన్నారు. ప్రతి గ్రామ, వార్డు సచివాలయం పరిధిలో ఏడు ట్రైనర్లు అందుబాటులో ఉంటారని.. ఒక్కో ట్రైనర్ ఒక సెషన్‌కు 50 మందితో యోగాభ్యసనం చేయించనున్నట్లు తెలిపారు. యోగాంధ్ర నిర్వహణలో జిల్లాను ఆదర్శవంతంగా నిలిపేందుకు ప్రతిఒక్కరం కృషిచేద్దామన్నారు. ప్రధాని చొరవతో యోగా విశ్వవ్యాప్తమైందని, ఐరాస తీర్మానంతో తొలిసారిగా 2015, జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు జరిగాయని.. ఈ ఏడాది విశాఖలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు గౌరవ ప్రధాని హాజరుకానున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు:** మన భారతీయ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను ప్రతిఒక్కరూ ఆచరించి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా ప్రోత్సహించేందుకు జిల్లాలోనూ నెల రోజుల పాటు థీమ్ ఆధారిత యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 24న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో కార్యక్రమం ప్రారంభమై మే 25న జేఏసీ నేతలు, ప్రభుత్వ ఉద్యోగులు, మే 26న పోలీస్-హెూంగార్డ్స్, మే 27న వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, మే 28న ఆటో, లారీ డ్రైవర్లు, మే 29న క్రీడాకారులు, మే 30న కళాకారులు, మే 31న రైతులు, జూన్ 1న విద్యార్థులు, జూన్ 2న పారిశుద్ధ్య కార్మికులు, జూన్ 3న కార్మికులు, జూన్ 4న మాజీ సైనికులు, జూన్ 5న విభిన్న ప్రతిభావంతులు, జూన్ 6న లాయర్లు, జూన్ 7న స్వయం సహాయక సంఘాల సభ్యులు, జూన్ 8న నర్సింగ్ సిబ్బంది, జూన్ 9న ఉపాధ్యాయులు, జూన్ 10న ఉపాధిహామీ శ్రామికులు, జూన్ 11న అంగన్వాడీ, హెల్త్ వర్కర్లు, జూన్ 12న వైద్యులు, జూన్ 13న మహిళా పారిశ్రామికవేత్తలు, జూన్ 14న ఆటో టెక్నీషియన్లు, జూన్ 15న మత్స్యకారులు, జూన్ 16న కాలేజీ విద్యార్థులు, జూన్ 17న సీనియర్ సిటిజన్స్, స్వాతంత్ర్య సమరయోధులు, జూన్ 18న దేవాలయ ఉద్యోగులు, జూన్ 19న ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులు, జూన్ 20న సెలబ్రిటీలతో థీమ్ ఆధారిత 45 నిమిషాల కామన్ యోగా ప్రోటోకాల్‌తో యోగాభ్యసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవాడలో బీఆర్‌టీఎస్ రోడ్డుతో పాటు గ్రామ, మండల, డివిజన్, మునిసిపల్, జిల్లాస్థాయిలో ప్రతిరోజూ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. జిల్లాలోని వివిధ పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు కూడా యోగా ఔన్నత్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, గాంధీ హిల్, భవానీ ద్వీపం, డా. బీఆర్ అంబేద్కర్ స్మృతివనం, కొండపల్లి ఖిల్లా తదితర ప్రాంతాల్లోనూ యోగా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. యోగాచరణను జీవితాంతం తమ జీవనశైలిలో భాగం చేసుకొని ఆరోగ్యకర జీవితాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు.సమావేశంలో జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారులు డా. ఎం.సుహాసిని, డా. జె.సుమన్, జిల్లా ఆయుష్ అధికారి డా. రామత్లేహి, ఆయుష్ వైద్యాధి కారులు డా. వి.రాణి, డా. వై.రత్న ప్రియదర్శిని, డీఐపీఆర్‌వో యు.సురేంద్రనాథ్, డీఎస్‌డీవో ఎస్ఏ అజీజ్, యోగా ట్రైనర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

# రూ. 2.05 కోట్ల విలువ చేసే స్వచ్ఛ వాహనాలు ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

ప్రజాభూమి, అనంతపురము



నగరపాలక సంస్థలో 2 కోట్ల 5 లక్షల రూపాయలు విలువ చేసే స్వచ్ఛ వాహనాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కమిషనర్ బాలస్వామితో కలసి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. ఎన్.క్యాప్, స్వచ్ఛ ఆంధ్ర, జనరల్ ఫండ్స్ నిధులతో 2 స్వీకింగ్ మిషన్లు, ఎన్ఫోర్స్మెంట్ వెహికల్, లాడర్, డస్ట్ ను తగ్గించే స్ప్రింక్లర్ వెహికల్స్ ను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు ఈ వాహనాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. నగరపాలక సంస్థను కేవలం 11 నెలల్లోనే గాడిలో పెట్టినట్టు తెలిపారు. గత ఐదేళ్లలో కనీసం చిన్న డ్రైన్ తీయలేదని, రోడ్లు, కాల్వలు నిర్మించలేదని విమర్శలు చేశారు. గత ఐదేళ్లలో నగరంలో ప్లాస్టిక్ విచ్చలవిడిగా కనిపించిందన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వాసుపత్రిలో మల్టీ లెవెల్ పార్కింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరోవైపు పిపిపి మోడల్ లో అనంతపురం మార్కెట్ ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతోపాటు జనరల్ ఫండ్స్ తో నగరంలో ఎక్కడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే దగ్గుపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, కార్పొరేటర్లు బాలాంజనేయులు, జనబలం బాబా, లాలెప్ప, మున్సిపల్ అధికారులు షాకీర్, చంద్రశేఖర్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలులో 34 మంది బాధితులకు రూ.16.20 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో చెక్కులు పంపిణీ చేసిన జిల్లా, మండల కమిటీల అధ్యక్షులు**

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు



అనారోగ్యంతో ఉన్నప్పటికీ బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయాలన్న తపనతో మంత్రి కందుల దుర్గేష్ నేడు నిడదవోలు నియోజకవర్గంలో చెక్కుల పంపిణీకి చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలతో నిడదవోలు నియోజక వర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ చికిత్స పొందిన 34 మంది బాధిత కుటుంబాలకు రూ.16,20,858 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జిల్లా, మండల కమిటీల అధ్యక్షులు పంపిణీ చేశారు. ఈ మేరకు శుక్రవారం నిడదవోలులోని మంత్రి కార్యాలయంలో వారికి స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా, మండల కమిటీల అధ్యక్షులుఈ సందర్భంగా వెల్లడించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న వారిలో నిడదవోలు పట్టణం తీరుగూడెం కి చెందిన ముంగర ఝాన్సీ మహాలక్ష్మికి రూ.45,000, గౌడ వీధికి చెందిన చినిమిల్లి రాజుకు రూ.43,727, శాంతినగర్ కి చెందిన మర్లపూడి వెన్నెల సిరికి రూ.25,000, కొండపల్లి జస్వంత్ బాబాకు రూ. 20,000, రామాలయం వీధికి చెందిన పేరూరి రజనీ దేవికి రూ.52,543, 16వ వార్డుకి చెందిన జ్ఞానదృష్టి వెంకటేశ్వరరావుకి రూ.84,231, ఇందిరానగర్ కి చెందిన మజ్జి సాయి సతీష్ కు రూ.53, 923, గవిరిని సుబ్బలక్ష్మికి రూ.19,790 ల విలువైన చెక్కులు అందించారు. అదే విధంగా నిడదవోలు రూరల్ మండలంలోని కాటకోటేశ్వరం గ్రామానికి చెందిన పోల్నాటి రామయ్యమ్మకు రూ.46,136, కంసాలిపాలెంకి చెందిన కోయి వెంకటలక్ష్మికి రూ.43,850, తాడిమళ్ళకు చెందిన కాజా వీర వెంకట సత్యనారాయణకి రూ.44,406 ఉండ్రాజవరం మండలం వెలగదుర్రు గ్రామానికి చెందిన సాగి వెంకట సుబ్బరాజుకు రూ.30,000, దమ్మెన్నుకు చెందిన గుబ్బల శ్రీనివాస్ గారికి రూ.37,000, కె. సావరంకు చెందిన అబ్బిరెడ్డి నిఖిల వెంకట అనన్యకి రూ.71,942, నార్ని ఆదిలక్ష్మికి రూ.70,503 , జద్దు రాజేంద్ర ప్రసాద్ కి రూ.35,000, మోర్తకు చెందిన ప్రగడ పార్వతి గారికి రూ.23,920, మోత్కూరి హరి వెంకట సతీష్ కు రూ.38,500, పసలపూడికి చెందిన రొంగల నాగమణికి రూ.47, 642, పాలంగికి చెందిన కొంటెటి శ్రీనివాసరావుకి రూ.35,000, ఉండ్రాజవరంకు చెందిన బొడ్డు శేషయ్య చౌదరికి రూ.1,38,890, పెరవలి మండలం ఉసులుమర్రుకి చెందిన చౌడల్ల శివ గణేష్ గారికి రూ.35,437, జాలెం శేషు గారికి రూ.43,184, కానూరుకి చెందిన మండపాక వెంకట భ్రమరాంబికకి రూ.30,786, అజ్జరంకి చెందిన గరగడాల సురేష్ కి రూ.51,310, వెంకటరాయపురంకి చెందిన పీత నవ్యశ్రీ గారికి రూ.36,067, కాకరపర్రుకి చెందిన అన్నదేవర నాగలక్ష్మికి రూ.23,920, కాపవరంకి చెందిన పసుపులేటి వెంకటరమణకి రూ.20,863, ముక్కామలకి చెందిన నిడదవోలు కాశి జగదీశ్వరి కి రూ.37,500, మల్లేశ్వరంకి చెందిన కోటిపల్లి వెంకట రత్తయ్యకి రూ.35,944, ఖండవల్లికి చెందిన అడ్డగర్ల రాజబాబుకి రూ.25,166ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. మరికొందరు బాధితులు నేరుగా అమరావతి సచివాలయంలో అందుకున్నారు.

# ప్రపంచ స్థాయిలో విశాఖ గుర్తింపుకి చంద్రబాబు కృషి చేస్తున్నారు

**జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి**

**పండుగలా జిల్లా మహానాడు**

**అత్యధికంగా తరలివచ్చిన కార్యకర్తలు**

**ప్రతి కార్యకర్తకి గుర్తింపు వస్తుంది**

**కోలాహలంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం**



ప్రజా భూమి విశాఖపట్నం

టిడిపికి విశాఖ కంచుకోట అందుకే రాష్ట్రంలో అత్యధిక మెజారిటీ లు ఇచ్చారు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. మహానాడులో భాగంగా జిల్లా తెలుగుదేశంపార్టీ.కార్యాలయంలో శుక్రవారం బాబ్జి అధ్యక్షతన మహానాడు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విశాఖ ను ప్రపంచ స్థాయి లో సీఎం చంద్రబాబు అభివృద్ధి పరుస్తున్నారు.భీమిలి శాసనసభ్యులు గంట శ్రీనివాసరావు మాట్లాడుతూ సింహాచలం పంచ గ్రామాల సమస్య పై తీర్మానం చేసాం.పంచ గ్రామాలు సమస్య పై మహానాడు లో సైతం తీర్మానిస్తాం అని అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబాబు , తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ,శాసన మండలి విప్ వేపాడ చిరంజీవి రావు , శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు , విశాఖ సౌత్ ఇంచార్జ్ ఆరోగ్య శ్రీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ , విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు , విజయనగరం డి సి ఎం ఎస్ చైర్మన్ గొంప క్రిష్ణ , జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు,ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్, జిల్లా బీసీ సెల్ చైర్మన్ తమ్మిన విజయ్ కుమార్, ఎస్సీ సెల్ చైర్మన్ బుడుమూరు గోవిందు , జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, తెలుగు యువత అధ్యక్షుడు వలిసెట్టి తాతాజీ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లు, రాష్ట్ర కార్యదర్శులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, కార్పొరేటర్లు, మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది.తొలుత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.

గత మూడు సంవత్సరాలలో జిల్లాలో చనిపోయిన నాయకులకు కార్యకర్తలకు మౌనం పాటించి నివాళులు అర్పించారు.లోక్ సభ మాజీ సభ్యులు పెతకంశెట్టి అప్పలనరసింహం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



## హనుమాన్ శోభాయాత్ర



ప్రజా భూమి, కామవరపుకోట

హనుమాన్ జయంతి ఉత్సవాలలో భాగంగా హనుమాన్ శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. కామవరపుకోట పురవీదులలో జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో యువకులు డిజె సౌండ్ సిస్టంతో బైకుల ర్యాలీ నిర్వహించారు. కొత్తూరు బస్టాండ్, చెక్‌పోస్ట్, దుర్గ మహల్, సౌతనా సెంటర్, పాతూరు, ముదిరాజుల రామాలయం మీదుగా శోభాయాత్రను నిర్వహించారు. బజరంగ్ దళ్ తరపున నందూరి భాను, జల్లి అంజిబాబు ఆధ్వర్యంలో జరిగిన పెద్ద ఎత్తున బజరంగ్ దళ్ యువకులు విశ్వహిందూ పరిషత్ యువకులు, పాల్గొన్నారు.

## మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



ఏలూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య(చంటి) పూలమొక్కలు అందజేసి స్వాగతం పలికారు. శుక్రవారం ఏలూరు విచ్చేసిన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.అనంతరం జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధిపై రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో కలిసి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రబాకర్ ,సొంగ రోషన్ కుమార్ లతో కొద్ది సేపు ముచ్చటించారు.

## ఆదివాసి రిలే నిరాహార దీక్షలకు టీచర్స్ ఎమ్మెల్సీబి. గోపి మూర్తి సంఘీభావం

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల చట్టం తోపాటు ఇతర డిమాండ్ల సాధన కోసం బుట్టాయగూడెంలో ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరాహార దీక్షల శిబిరాన్ని ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బి. గోపిమూర్తి సందర్శించి సంఘీభావం తెలిపారు. 9 వ రోజు రిలే నిరాహార దీక్షలను శుక్రవారం ఏ టి ఏ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు ప్రారంభించి, ప్రభుత్వం గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ మండలి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం వెంటనే చేయాలని డిమాండ్ చేశారు.

ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ మెగా డీఎస్సీ 2025 నందు నోటిపై చేసిన షెడ్యూల్డ్ ప్రాంత ఉపాధ్యాయ ఖాళీలను మినహాయించి షెడ్యూల్ ప్రాంతానికి ప్రత్యేక డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వాలని అన్నారు. జీవో నెంబర్ 3 స్థానంలో షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక అభ్యర్థులనే నియమించడం వలన విద్యార్థులకు విద్యాబోధన సమర్థవంతంగా జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలని అన్నారు.ఏజెన్సీ ప్రాంత నిరుద్యోగులకు జీవో నెంబర్ 3 ని రద్దు చేయడం వలన జరిగిన నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ జీవోలు, చట్టాలు చేయాలని శాసనమండలి లో ప్రస్తావించానని చెప్పారు. మెగా డీఎస్సీ నందు షెడ్యూల్డ్ ప్రాంత అభ్యర్థులకు జరిగిన అన్యాయంపై ప్రభుత్వం న్యాయం చేసే వరకు తాను కూడా ఈ న్యాయపోరాటంలో భాగస్వామ్యం అవుతానని హామీ ఇచ్చారు. తొమ్మిదవ రోజు దీక్షలలో తాటి సీత, కొవ్వాసు వెంకటేశ్వరరావు, కొవ్వాసు వెంకటలక్ష్మి, సవలం సంధ్య, తాటి చందన, తాటి గోపి, తాటి అభిరామ్ లకు సంఘీభావం తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమాల్లో ఏటి ఏ రాష్ట్ర గౌరవ సలహాదారుడు

తెల్లం రాములు, జిల్లా అధ్యక్షుడు సరియం నాగేశ్వరావు, తెల్లం గంగరాజు (ఏటిఏ ఉపాధ్యక్షులు), దర్మల బాబురావు (జీలుగుమిల్లి ఏటిఏ మండల అధ్యక్షులు),మడకం శ్రీను (ఏటిఏ జిల్లా కార్యదర్శి), మడకం పాపారావు, సర్పంచులు కుంజ వెంకటేశ్వరరావు, తెల్లం వెంకమ్మ , తెల్లం రాముడు, తెల్లం లక్ష్మణరావు (ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కార్యదర్శి), సోదెం ముక్కయ్య (జేఏసీ ప్రధాన కార్యదర్శి), రవ్వ బసవరాజు, పి ప్రతాప్ రెడ్డి, కలుం వెంకటేశ్వరరావు, తెల్లం రవి ప్రసాద్, సోదెం మల్లయ్య, ఉయికే బొజ్జి, కుంజ గంగులు, పొడియం కొవ్వాదయ్య, తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ హాస్టళ్లలో వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి

**పివిజిటి గ్రూపు లకు గృహ నిర్మాణ పనులు, ఇతర సంక్షేమ పథకాలు విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో అన్ని మౌలిక సౌకర్యాలను కల్పించాలని , స్కూల్స్ ప్రారంభించే నాటికి ఆయా పనులు పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ పి ప్రశాంతి సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో , అంగన్వాడీ కేంద్రాలలో వసతుల కల్పన పై , పివిజిటి గ్రూపు లకు గృహ నిర్మాణ పనులు చేపట్టడం పై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ బడి బయట పిల్లలను గుర్తించి, డ్రాపౌట్ లు ఎక్కువగా గల ప్రాంతాల్లో తిరిగి స్కూల్ లకు వొచ్చేలా వారికి వసతి గృహాలలో సీట్ల కేటాయింపు జరపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందు కోసం ప్రత్యేక డ్రైవ్ లు చేపట్టాలని, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కొవిడ్ సమయం లో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల పై ప్రత్యేక దృష్టి సారించి, వారిని హాస్టళ్ల లో చేర్పించాలని చెప్పారు. విడాకులు తీసుకున్న, విదేశాలకు వెళ్లిన మహిళ ల పిల్లలు, అనురక్షిత వాతావరణంలో ఉన్న ఆడ పిల్లలను గుర్తించి హాస్టళ్ల లో చేర్పించాలన్నారు. తక్కువ పిల్లలు ఉన్న వసతి గృహాలను గుర్తించి హేతుబద్ధీకరించాలని సూచించారు. అన్ని వసతి గృహాల లో టివి లు ఏర్పాటు చేయాలని చెప్పారు. వసతి గృహాలలో చేపట్టి పూర్తయిన పనులకు సంబంధించి వినిమయ ధృవీకరణ పత్రం (యుటిలైజేషన్ **సర్టిఫికెట్ల) ను ఇవ్వాలని ఆదేశించారు.**

**పివిజిటి గ్రూపు లకు చెందిన సమీక్ష** పీఎం - జన్మాన్ (పీఎం జే ఏ ఎన్ ఎం ) పథకం , ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న పథకాల సేవల అమలు చేస్తున్న పురోగతిపై కలెక్టర్ పి ప్రశాంతి సమీక్ష నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా లో పివిటీజీ లు గా చెంచు కమ్యూనిటీ కి చెందిన 399 మంది జనాభా ఉన్నారనీ, వీరందరికీ ఆధార కార్డు లు , రేషన్ కార్డులు, కుల ధృవీకరణ పత్రం , ఆరోగ్య శ్రీ కార్డులు, ఆయుష్మాన్ కార్డు లు ఉన్నాయా! లేదా! వ్యక్తుల వారిగా సమగ్ర డేటా సేకరణ చేపట్టడం కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. సంబంధిత కార్డు లు లేని వారికి వెంటనే సర్టిఫికెట్స్ ఇప్పించేందుకు కావలసిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్హత కలిగిన వారికి దివ్యాంగ పింఛన్లు సదరం ధ్రువపత్రాల జారీకి చర్యలు తీసుకోవాలని , స్వంత ఇంటి నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని, ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలు కేటాయించాలని ఆదేశాలను ఇవ్వడం జరిగింది. బడి ఈడు పిల్లల ను గుర్తించి అందరిని బడిలో చేర్పించాలి అని, అంగన్వాడీ వయస్సు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల కు పంపించే విధంగా చర్యలు , ఒక కిలో మీటర్ పరిధిలో స్కూల్, అంగన్వాడీ కేంద్రం లేకపోతే అటువంటి హాబిటేషన్ లలో వాటిని నిర్మించేందుకు ప్రతిపాదన లు పంపాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశం లో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారిణి ఎమ్ ఎస్ శోభా రాణి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి కె ఎన్ జ్యోతి, జిల్లా వెనుకబడిన వర్గాల సంక్షేమ అధికారిణి బి శశాంక, ముఖ్య ప్రణాళిక అధికారి/ జాయింట్ డైరెక్టర్ ఎల్. అప్పలకొండ , జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె విజయ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## కోకో రైతులను ఆదుకుంటాం..కిలో కు రూ.500 ధరకు కోకో గింజలు కొనుగోలు.

**పది నెలల్లోనే రూ. 140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి**

**ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశాం..**

**పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు**

**కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి..**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



.రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రికె. అచ్చెన్నాయుడు తో కలిసి పాత్రికేయుల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలైతే గత ప్రభుత్వంలో విపరీతంగా చెప్పారు. రూ.3 వేల కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధి పెట్టామన్నారు. ఎంత ఖర్చు చేశారో చూస్తే సున్నా, ఒక్క పైసా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. అందుకు సంబంధించి ఐదేళ్ళ రికార్డు మా దగ్గర ఉందని మంత్రి చెప్పారు. గత ఐదేళ్ళ రైతుకు ఎన్ని ఇబ్బందులు వచ్చిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు కదా, కనీసం రైతులు, రైతు సంఘాలను ప్రభుత్వం కలవలేదన్నారు. రైతుల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే రూ.140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో నాలుగైదు పంటలకు ధరల్లో ఇబ్బంది వచ్చిందని, ఆయినా ప్రభుత్వం మాకు సంబంధ లేదని ఊరుకోలేదన్నారు. ఆరు మాసాల నుంచి ముఖ్యమంత్రి ప్రభుత్వం దానిపైనే దృష్టిపెట్టారన్నారు. మిర్చి పంటకి ఇబ్బందులు వస్తే మిర్చి పండించిన రైతుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో మాట్లాడి పరిష్కరించామన్నారు. మళ్లీ ఈ మద్య కాలంలో ఏలూరు జిల్లాలో కోకో రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా ప్రకాశం జిల్లాలో (నల్లబర్లీ) పొగాకు రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా మామిడి పండించిన రైతులకు ఇబ్బందులు వచ్చాయని, వీటిపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టి కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మీరు ఎప్పటికప్పుడు ఈ రాష్ట్రంలోం ఏ పంటలు పండుతున్నాయి, ధరలు ఏ విధంగా ఉన్నాయి మీరు దగ్గరగా చూచి రైతుకు ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడమని ఆదేశించామన్నారు. గత రెండు మాసాల నుంచి జిల్లాలో కోకో మీదచాలా ఇబ్బందులు వచ్చాయన్నారు మేము ఎప్పుడూ తప్పించు కోలేదన్నారు. రెండు మూడు సార్లు మీటింగు పెట్టామన్నారు. మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు, కమీషనర్ గారు పెట్టారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని, రైతులు ఆంధోళన చెందుతున్నారని ఈ దృష్ట్యా ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు రైతుల దగ్గరకే వచ్చి సమావేశం నిర్వహించి సుమారు 3 గంటలు వారితో చర్చించామన్నారు. ఈ సంవత్సరానికి కోకో కొనుగోలుపై ఒక నిర్ణయం తీసుకున్నామని ఈ విషయంలో దాపరికం లేకుండా ఒక మధ్యస్థ ధర ఉండేలా కంపెనీలతో మాట్లాడటం జరిగిందన్నారు. కంపెనీల వారు రూ. 450/-కి కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ మరో రూ.50/-లు ప్రభుత్వం భరించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. కోకో ను కిలో రూ.500/-లు కొనుగోలు చేయాలని ప్రస్తుతం రైతుల దగ్గర ఉన్న కోకో గింజలను అన్నింటిని కొనుగోలు చేయాలని స్పష్టం చేయడం జరిగిందన్నారు. చాలా స్పష్టంగా, గట్టిగా చెప్పాం రైతులకు ఎక్కువ ధర వచ్చేలా కంపెనీలతో మాట్లాడాలని సీఎం చెప్పారన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో చాక్లెట్ల తయారీ ఉత్పత్తులు తగ్గాయని దీని మూలంగా కూడా కొంత సమస్య ఏర్పడిందన్నారు. అయితే కంపెనీలను రేపటి నుంచి కోకో కూడా ఎన్ని టన్నులు ఉంటే అంతా కంపెనీలు కొంటాయని, కంపెనీలు ఇచ్చే ధరలకు అదనంగా ప్రభుత్వం కొంత భరిస్తుందన్నారు. భవిష్యత్తులో కోకోకి కూడా ఒక చట్టం తెచ్చే యోచనలో ఉన్నామని, అంతర్జాతీయ మార్కెట్ లో ఉన్న ధర వచ్చేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. కోకో పంట నాణ్యత విషయంలో రైతులకు శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు.


కోకో అంతర పంట, రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. మరోపక్క నల్ల బర్లీ పొగాకులో చాలా ఇబ్బందులు ఉన్నాయని, ఎగుమతులు ఆగిపోయాయన్నారు. ప్రకాశం జిల్లాలో కూడా రైతులు, కంపెనీలు, పొగాకు బోర్డును కూర్చో బెట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం నల్లబర్లి పొగాకు కొనాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. వచ్చే ఏడాది నుంచి డిమాండ్ ఆధారంగా పంట వేసే విషయాన్ని ఆలోచించాలని చెప్పారు. రైతులు ఏ పంటకు ధర వస్తే అదే పంటను ఎక్కువగా వేస్తున్నారని, ఈ సందర్భంలో ధర పతనమైతే నష్టపోతున్నారన్నారు. ధరలు రాలేదని, కౌలు పెరిగిందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మంత్రి హితవు పలికారు. ఈ ప్రభుత్వం మీదని, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు తావులేకుండా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇది రైతుల ప్రభుత్వమని, వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.సమావేశంలో వ్యవసాయశాఖ స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, ఉధ్యానవన శాఖ కమీషనరు కె. శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), సొంగా రోషన్ కుమార్, తదితరులు ఉన్నారు.

## బియ్యంకార్డులో మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ

**వృద్ధులు, దివ్యాంగులకు ఇంటివద్దకే నిత్యావసరాలు..**

**జూన్ 1నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు..**

ప్రజా భూమి ఏలూరు ప్రతినిధి



జిల్లాలో అన్ని గ్రామ, వార్డు, సచివాలయాల్లో కొత్త రేషన్ కార్డులకు ధరఖాస్తుల స్వీకరణతోపాటు 7 రకాల సేవలను పారదర్శకంగా పునఃప్రారంభించడమైనదని జిల్లా పౌర సరఫరాల అధికారి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు పి. శివరామమూర్తి తెలిపారు. శుక్రవారం స్థానిక పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి వారి నేతృత్వంలో రైస్ కార్డులు, రబీధాన్యం కొనుగోలు ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేస్తున్నామన్నారు. కొత్త రేషన్ కార్డులకు ధరఖాస్తులు స్వీకరణతోపాటు కార్డుల్లో మార్పులు, చేర్పులకు సంబంధించిన సేవలను ప్రారంభించామన్నారు. కొత్త బియ్యం కార్డు అందించడం బియ్యం కార్డులో కొత్త సభ్యుల పేర్లు చేర్చుట, బియ్యంకార్డులో సభ్యుల పేర్లు విడదీయుట, మరియు కొత్తకార్డు మంజూరు, బియ్యంకార్డులో సభ్యులపేర్లు తొలగించుట, బియ్యంకార్డును సరెండర్ చేయుట, బియ్యంకార్డులో చిరునామా మార్పులు చేయుటకు కార్డులో తప్పుడు ఆధార్ నెంబర్ సీడింగ్ చేసుకునే అవకాశం కలిగిందన్నారు. రైస్ కార్డు సేవలపై ఏమైనా సందేహాలు ఉన్నచో 1800-425-6453 నెంబరుతో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కు కార్యాలయ పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తమ సందేహాలు తెలియజేసి నివృత్తి పొందవచ్చున్నారు. కొత్త రైస్ కార్డులు పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అయితే కుటుంబ సంవత్సర ఆదాయం లక్షా 20 వేలు లోపు, పట్టణ ప్రాంతాల్లో అయితే లక్షా 40 వేలు ఆదాయం లోపు ఆదాయం మించకుండా ఉండాలన్నారు.

గతంలోవున్న ఎండియు వాహనాలను రద్దుపరిచి జూన్ 1 నుంచి చౌకధరల దుకాణాలవద్దే రేషన్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చౌకధరల డిపోల వద్ద ప్రతినెలా 1వతేదీ నుంచి 15వతేదీ వరకు రేషన్ తీసుకోవచ్చన్నారు. 65 సంవత్సరాలు పైబడి, దివ్యాంగులు వంటి వారు రేషన్ షాపుకు వచ్చి రేషన్ తీసుకోని పరిస్థితుల్లో ఉంటే అటువంటి వారి ఇంటికే సంబంధిత డీలర్ డోర్ డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. రబీలో 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి ఇంతవరకు 2.51 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా మెట్టప్రాంతం, రైతుల దగ్గర ధాన్యం నిల్వవుంటే వారి దగ్గర నుంచి నాణ్యతాప్రమాలకు అనుగుణంగా కొనుగోలుచేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 20,416 మంది రైతుల నుంచి రూ. 579 కోట్లవిలువైన ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటికే రూ. 502 కోట్లు వారి ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. మిగిలిన రూ.72 కోట్లు ఈరోజు , సోమవారం లోపు వారి ఖాతాలకు జమ అవుతాయన్నారు. అకాల వర్షాలు వచ్చినప్పటికీ ఎక్కడా రైతులు ఇబ్బందులు పడకుండా అధికారులు అందుబాటులో ఉండి టార్పాలిన్లు అందించడం, రవాణా సౌకర్యం కల్పిండం వంటి చర్యలు తీసుకున్నారన్నారు. ధాన్యం కొనుగోలులో ఏమైనా సమస్యలుంటే 08812-230448, 7702003584 నెంబర్లతో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చున్నారు.

## కోకో పెంపకాన్ని ప్రోత్సాహం అందించాలి

**కోకో సాగులో అంతర్ పంట ద్వారా అదనపు ఆదాయం**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లా కోకో తోట పంటల విస్తరణ పై ఉద్యాన శాఖ అధికారులు దృష్టి సారించాలని ఆ తద్వారా అదనపు ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సూచించారు.

స్థానిక కలెక్టరేట్లో కోకో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం పై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ , 600 హెక్టార్లలో కోకో తోటలు సాగు అయ్యేలా చూడాలని , అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని నిర్దేశించుసుకోవాలని పేర్కొన్నారు. ఆమేరకు రైతు లను ప్రోత్సహించే క్రమంలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కొబ్బరి, ఆయిల్ పామ్ పంటలలో అంతర పంటగా వేసే కోకో తోటల పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా ర్యాలీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నెల రైతులలో అవగాహనా కల్పించడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రైతుల క్షేత్ర సందర్శన (ఫార్మర్ విజిట్స్) తప్పక ఉండాలని చెప్పారు. కార్యాచరణ సిద్ధం చేసుకుని రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసక్తి కలిగిన రైతుల సామర్థ్య పెంపుకై కృషి చేయాలని ఆదేశించారు. దేవరపల్లి, చాగల్లులో నర్సరీ ల ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను(ఎఫ్ పి ఓ) నాబార్డ్, నాఫెడ్, ఎన్ సి డి సి, ఎపిఎమ్ఎఎస్ వంటి ఏజెన్సీల సహకారంతో ఏర్పాటు చేయాలన్నారు. అది వీలుకాని పక్షంలో కోకో సహకార సంఘాల ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. రెండు ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.

**మట్టి రహిత మొక్కల పెంపకం:**

మట్టి అవసరం లేకుండా వ్యర్థాల నుంచి తయారు చేసిన కంపోస్టుతో మొక్కలను పెంచే ప్రాజెక్టు గురించి కలెక్టర్ చర్చించారు. గృహ వ్యర్థాలు, ఆహార వ్యర్థాలు, మున్సిపల్ వ్యర్థాల సాయంతో తయారుచేసిన కంపోస్ట్ మొక్కల పెంపకానికి ఎలా ఉపయోగపడుతుందో కేరళకు చెందిన డాక్టర్ మనోజ్ వివరించగా , దీనిని జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. నర్సరీల లోని పూల వ్యర్థాలు, రైతు బజార్లు, కళ్యాణ మండపాలు, హొటళ్ళు, గ్రామపంచాయతీల లోని వ్యర్థాలను సేకరించి మొక్కల పెంపకానికి వినియోగించాలని, దీనిపై పూర్తిస్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సుజాత కుమారి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఏ. దుర్గేష్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఏ . శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాభూమి

కాకినాడ

# పోలీస్ ల అక్రమ అరెస్ట్ ఖండిస్తున్నాం..

**వెంటనే ఓనుగుల సీతయ్యని విడుదల చేయాలి..**
**గిరిజన సంఘం అధ్యక్షుడు రేచుకట్ల సింహాచలం లిబరేషన్ నాయకుడు ఏగుపాటి అర్జున రావు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రత్తిపాడు మండలం పొండవులపాలెం గ్రామ నివాసి ఒనుగుల సీతయ్య ని ఏలేశ్వరం పోలీసులు అక్రమ కేసుల్లో అరెస్టు చెసారని గిరిజన సంఘం అధ్యక్షుడు రేచుకట్ల సింహచలం ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. పాండవుల పాలెంగ్రామంలో ఒనుగుల సీతయ్య భార్య ను అదే గ్రామానికి చెందిన కురిపల్లి ఆదినారాయణ అక్రమ సంబంధం పెట్టుకొని మోటారు బైక్ మీద తీసుకెళ్లి పోతున్నాడు.దానిని తెలుసు కొని సీతయ్య వెంబడి చిన్నింపేట దాటిన తరువాత అడ్డుకోని నిలదీశాడు. అక్కడ ఘర్షణ లో చెతులతొ కోట్టుకున్నారు. అమ్మాయి ని ఎందుకు తీసుకుని పోతున్నవని ఆ వ్యక్తిని అడిగినందుకు అతను తెలుగు దేశంపార్టీ అనుచరుడు కాబట్టి ప్రత్తిపాడు ఎమ్మెల్యే జోక్యం చేసుకుని సీతయ్య ని పాండవుల పాలెం నుంచి ఏలేశ్వరం తీసుకొచ్చి అరెస్టు చెసారు రేచుకట్ల సింహాచలం ఆరోపించారు. అతన్ని తెలుగు దేశంపార్టీ నాయకులు ప్రోద్బలంతో అక్రమ నిర్బంధం లో ఉంచారన్నారు. సీతయ్యని తక్షణం కొర్టుకు పెట్టాలని అయన డిమాండ్ చేశారు. అలా కానీ పక్షం రాష్ట్ర ఎస్ టీ ఎస్ సి కమీషన్నికి పిర్యాదు చేస్తామని సి పి ఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ ఏలేశ్వరం మండల అధ్యక్షులు ఏగుపాటి అర్జునరావులు ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# నంబాల కేశవరావు తదితరుల బూటకపు ఎన్కౌంటర్ పై న్యాయవిచారణ జరిపించాలి-బి.రమేష్

ప్రజా భూమి గోకవరం



చత్తీస్‌గఢ్ అడవుల్లో ఈనెల 21వ తేదీన మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 28 మంది బూటకపు ఎన్కొంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ రైతు–కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.శుక్రవారం నాడు గోకవరంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. 28 మంది అమరులకు సంతాపం ప్రకటించారు.అటవీ సంపదను,సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టడానికే RSS కనుసన్నుల్లో నడిచే హిందూ మతోన్మాద కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో మద్య భారత అడవుల్లో ఆదివాసులను బూటకపు ఎన్కొంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ సరిహద్దులో రక్షణగా ఉండే బలగాలను కర్రెగుట్టలకు తరలించి ఆదివాసులను హననం చేయడాన్ని ఆయన సిగ్గుచేటుగా అభివర్ణించారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు జరపాలని అనేక మార్లు ప్రకటనలు చేస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం నియంతల వ్యవహరిస్తూ కనీసం స్పందించకపోవడం, దేశంలో ప్రత్యామ్నాయ శక్తులను లేకుండా చేయడంలో బాగమే ఆపరేషన్ కగార్ అని ఆయన విమర్శించారు. మధ్య భారత అడువుల్లో ఆదివాసుల, మావోయిస్టుల హత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి మావోయిస్టు పార్టీతో తక్షణం చర్చలు జరిపి,అడవుల్లో ఉన్న బలగాలను వెనక్కి రప్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# రామకృష్ణాపురం అంగన్వాడీ కార్యకర్త ఎం పద్మను అక్కమ్మ తొలగింపు పై నిరసన

ప్రజాభూమి శంఖవరం



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం రామకృష్ణాపురం ఎం. పద్మ అనే అంగన్వాడీ కార్యకర్తను అక్రమ తొలగింపు పై శంఖవరం సమగ్ర శిశు అభివృద్ధి పథకం ప్రాజెక్టు కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన ధర్నా నిర్వహించారు. జిల్లా యూనియన్ సభ్యురాలు పద్మ సిడిపిఓ మొండి వైఖరి నశించాలంటూ నినాదాలు పలుకుతూ అంగన్వాడీ కార్యకర్తను విధుల్లోనికి తీసుకోకపోతే జిల్లా మరియు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ తరపున ఉద్యమం మరింత తీవ్రతకు దారితీస్తుందని హెచ్చరించారు. ఎటువంటి సమాచారం లేకుండా విధుల నుండి తొలగింపు పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయంటూ, దళిత ఆడబిడ్డపై కక్ష సాధింపు సరికాదని, సమాచారం కొరకు కార్యాలయంలోనూ ఫోన్లోను వివరణ అడగడానికి ప్రయత్నించగా మాట్లాడడానికి నిరాకరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు బి రత్నకుమారి, ప్రధాన కార్యదర్శి గెడ్డం బుల్లమ్మ, ఎమ్ .సత్యవేణి, సీత, బి. అప్పలరాజు,నూకరత్నం తదితర అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి ప్రధాని మోదీకి మద్దతుగా హసన్ బాదలో ర్యాలి.




ప్రజాభూమి, రామచంద్రపురం.

భారత సైన్యానికి ప్రధాని మోడీకి మద్దతుగా రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ,తిరంగ యాత్ర నిర్వహించారు.భారత త్రిదళాల సైన్య పోరాట స్పూర్తిని అభినందిస్తూ ఈ ర్యాలీ నిర్వహించినట్లు సర్పంచ్ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చింతపల్లి వీరభద్రరావు, బీజేపీ నాయకులు దొంతంశెట్టి ఓం ప్రకాష్, జనసేనా నాయకులు చింతపల్లి సతీష్ గ్రామ పెద్దలు చిగురుపాటి బుల్లి రాజు,చోడిశెట్టి వీరభద్రరావు, బొల్లం సత్తిరాజు,వార్డ్ సభ్యులు సి.ఎచ్ పాండు,పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్,పంచాయతీ సచివాలయం రెవిన్యూ సిబ్బంది,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో చేపలు, మాంసం విక్రయాలపై నిషేదం.

ప్రజాభూమి,కాజులూరు.




బహిరంగ ప్రదేశాలలో చేపలు, మాంషం విక్రయాలను నిషేదించాలని గొల్లపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి కె.వి రవిప్రసాద్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి విచల విడిగా చేపలు, మాంషం విక్రయాలు చేస్తున్నారన్నారు. వీటి వలన బారీ వర్షాల నేపద్యంలో పరిశరాలు అస్థవ్యస్థంగా తయ్యారై అపారిశుధ్య వాతావరణ ఏర్పడి ప్రజలు ఆనారోగ్యాలపాలయ్యే ప్రమాదం తలెత్తిందన్నారు. అంతేకాకుండా వ్యాపారులు చేపలు, మాంషం వ్యర్థాలు ప్రక్కనే ఉన్న డ్రైనేజీలలో పడవేయటంతో నీటి ప్రవాహం' నిలిచిపోయి కొద్దిపాటి వర్షాలకే వీదులు, రహదారులు జలమయమౌతున్నాయన్నారు. గ్రామంలోని మార్కెట్ సెంటరులో ప్రభుత్వం చేపలు, మాంషం విక్రయదారులకోసం ప్రతేక మార్కెట్ షెడ్లు నిర్మించినా వ్యాపారులు వాటిని వినియోగించటం లేదన్నారు. పంచాయతీ పాలకవర్గ తీర్మాణం మేరకూ బహిరంగ ప్రదేశాలలో చేపలు, మాంసం విక్రయాలను నిషేదించాలని వ్యాపారులకు నోటీసులు జారీ చేసామన్నారు. వ్యాపారులు అవసరమైతే మార్కెట్ షెడ్లు వినియోగించుకోవాలని నోటీసులలో పేర్కొన్నామన్నారు.

# ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభకు పుట్టినరోజు శుభాకాంక్షలు

**నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ప్రజారామ్య పాలనతో జీవితాశయాన్ని సాధించాలి**
**ప్రజా భూమి ప్రతినిధి పట్నాయక్**
**ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఆమె ఒక సాధారణ గృహిణి.రాజకీయ నేపథ్యమున్న కుటుంబంలో పుట్టినా రాజకీయాల పై అంతగా పట్టు లేని ఓ మహిళ గా ఉన్నారు.తప్పనిసరి పరిస్థితుల్లో రాజకీయాల్లోకి రావలసిన సమయం కావడంతో పుట్టెడు దుఃఖంతో రాజకీయాల్లోకి వచ్చిన వీరనారి. ఆమె ఎవరో కాదు ప్రస్తుత ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా తన భర్త స్వర్గీయ వరుపుల రాజా అకాలమరణం చెందడం తో ఆయన ఆశయాల సాధనే లక్ష్యంగా పార్టీ పగ్గాలు చేపట్టడం కత్తిమీద సాము గా ఉంది. ఒక ప్రక్క కుటుంబ (పిల్లలు) బాధ్యతలు ఇంకో ప్రక్క. మరో ప్రక్క ప్రత్తిపాడు నియోజకవర్గ బాధ్యతలు ఉన్నాయి. ఇలా ఉండగా ఈ నియోజకవర్గం మొదటి మహిళ అని తేలికగా తీసికొన్న కొంతమంది నాయకులని అంతు పట్టలేని వ్యూహాలతో చెక్ పెట్టడం జరిగింది. తన భర్త స్వర్గీయ వరుపుల రాజా స్వయం కృషితో ఎంపీపీ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగడంతో ఓర్వలేని కొంతమందిని సత్య ప్రభ ప్రక్కన పెట్టడంతో నియోజకవర్గం లో శభాష్ అనిపించుకున్నారు. 2019 లో టిడిపి నుండి పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన వరుపుల రాజా కి 2024లో టికెట్ రాకుండా ప్రయత్నం చేసిన కొంతమంది నాయకులు రాజకీయంగా కాకుండా వ్యక్తిగతంగా దివంగత రాజాని ఇబ్బంది పెట్టిన వారిని దూరం పెట్టడం సవాలే అయినా ఆమె అదే చేసింది. వారు పార్టీలో కొనసాగేలా పార్టీ హై కమాండ్ నుండి ఒత్తిడి తీసికొచ్చినా ససేమిరా అని నో చెప్పిన ధీశాలి గెలుపోటములు నాకు ముఖ్యం కాదు విశ్వసనీయతే నాకు ముఖ్యమని ముందుకు సాగడంతో ముక్కున వేలేసుకున్న కొందరు టిడిపి కుటుంబమే తన కుటుంబంగా భావించి 2024 ఎన్నికల్లో టికెట్ తెచ్చికొని కూటమి నేతల సమన్వయం తో ప్రత్తిపాడు నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా భారీ మెజారిటీతో గెలిచారు. కానీ ఆమె గెలిచారు ఏమి చేయగలదు అని అనుకొన్న కొంతమంది నాయకుల ఆశలను ఆవిరి చేస్తూ సుపరిపాలనతో ప్రజల మనసులు గెలిచిన ఎమ్మెల్యేగా ముద్ర పడ్డారు. దశాబ్దాల కాలంగా నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారులను అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆమె లక్ష్యం ఆమె ఆశయం ఆమె గమనం ఒకటే ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే భవిష్యత్ తరాలకు ఆమె ఆదర్శంగా ఉండాలనే తపనతో చేస్తున్న రాజకీయం కొంతమందికి మాత్రమే అర్థం అవ్వక పోయినా ఆమె చేస్తున్నదే కరెక్ట్ అనే రోజు మాత్రం దగ్గరలోనే ఉంది.

ఇప్పటికే విమర్శకుల సైతం ప్రశంసించేలా సాగించే పాలన భవిష్యత్తులో ఆమె ఉన్నత శిఖరాలకు ఎదిగేలా దోహదపడాలని

ప్రత్తిపాడు నియోజవర్గ ప్రజల ఆశ ఆకాంక్ష.ఈ రోజు (మే 24 )ఎమ్మెల్యే సత్యప్రభ పుట్టినరోజు భవిష్యత్తులో మరెన్నో పుట్టినరోజులు జరుపుకుంటూ రాజన్న ఆశయాలను కొనసాగిస్తూ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు ప్రజా భూమి ప్రతినిధి.

# జగ్గంపేటలో ప్రభుత్వ ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన చేసిన జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక గోకవరం రోడ్డులోని పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద ప్రభుత్వం ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ 61 లక్షల అంచనా వ్యయంతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జ్యోతుల నవీన్ మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో నిరుపేదల కడుపు నింపిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసివేసింది. ఈ పథకం నిలుపుదల ద్వారా వేలాదిమంది నిరుపేదలు, కార్మికులు, కర్షకుల కడుపుకొట్టింది. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ చేయడం జరిగిందని అన్నారు. నియోజకవర్గ కేంద్రం ఏజెన్సీ ముఖద్వారం జగ్గంపేటలో కూడలి ప్రాంతంలో నిత్యం ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి వస్తూ ఉంటారని వైద్యం కోసం, వారపు సంతల కోసం వస్తూ చేతిలో డబ్బులు లేకపోవడం, ఇంటి వద్ద క్యారేజీ సమకూర్చలేని పరిస్థితుల్లో ఉన్నవారికి గతంలో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్ల ద్వారా అతి స్వల్ప ధరకే ఆహారం ఈ అన్న క్యాంటీన్ ఉపయోగపడుతుందని ఉద్దేశంతో నూతన క్యాంటీన్ భవనాన్ని నిర్మించడానికి ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు అక్షయపాత్ర ఆధ్వర్యం లో సరఫరా చేసిన ఆహారాన్ని రూ.5కే ఉదయం అల్పాహారం, రూ.5కే మధ్యాహ్నం లంచ్, రాత్రిపూట రూ.5కే డిన్నర్ ద్వారా పేదలకు ఆహా రం అందిస్తుందని నవీన్ అన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఉచిత అన్న కాంటీన్ నిర్వహిస్తున్నామని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పురం శెట్టి శివాజీ, పబ్లిక్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ డి ఈ ఈ గంగరాజు, ఏ ఈ సురేంద్ర, బచ్చల సుధీర్, దాపర్తి సీతారామయ్య, ఎమ్మార్వో రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, బద్ది సురేష్, మారిశెట్టి రాధా, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ రాజు, కోడూరి రమేష్, ఎండి కాజా, పంచాయతీరాజ్ డి ఈ ఉమాశంకర్, జేఈ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కడప మహానాడు2025కు భోజన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**పాల్గొన్నా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యేలు జ్యోతుల నెహ్రూ, అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్**

ప్రజా భూమి జగ్గంపేట



కడపలో ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ మహానాడు 2025 కు 5 లక్షల మంది వరకు అతిధులు వస్తారని వారికి ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ సంప్రదాయల వంటకాలు వడ్డించేందుకు భోజనాల కమిటీ శుక్రవారం మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ తదితర కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించి వంటకాల లిస్టు ఫైనలైజ్ చేసారు. ఈసందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ తెలుగువారి పసుపు పండగ మహానాడు కడపలో కానీ విని ఎరగని రీతిలో నిర్వ హిస్తు న్నామని మహా నాడు నిర్వ హణకు19 కమిటీలు వేయడం జరిగిందని భోజనాల కమిటీకి మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ మరియు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను వేయడం జరిగిందని వీరందరి ఆధ్వర్యంలో భోజనాలపై సమీక్ష సమావేశం నిర్వహించామని అన్నారు.

# జీవవైవిధ్య సంరక్షణతోనే సుస్థిర అభివృద్ధి: సెంట్రల్ జైల్ సూపరెంటిండెంట్ రాహుల్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





జీవవైవిధ్య సంరక్షణతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమని రాజమండ్రి కేంద్ర కారాగార సూపరింటెండెంట్ ఎస్. రాహుల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని గురువారం రాజమండ్రి సెంట్రల్ జైల్లో మొక్కల సంరక్షణ, నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్. రాహుల్ మాట్లాడుతూ గత ఏడాది రాజమండ్రి కేంద్ర కారాగారానికి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆంధ్రప్రదేశ్ జీవ వైవిధ్య పురస్కారం లభించిందని గుర్తు చేశారు. ఎంతో చారిత్రాత్మకమైన రాజమండ్రి సెంట్రల్ జైలులో జీవవైవిధ్య సంరక్షణకు ఖైదీలు కూడా ఎంతో కృషి చేస్తున్నారనీ, వారిని అభినందించారు. జైలు ఆవరణలో ఖైదీలు తో ఆయన మొక్కలు నాటించారు. అలాగే జైలు ప్రాంగణంలో సంచరించే వేలాది పక్షుల కోసం వరి కంకుల కుచ్చులను వేలాడ దీయించారు. వేసవిలో పక్షుల కోసం జైల్లో నీటితో పళ్లాలను ఏర్పాటు చేశారు.జైల్లో నిత్యం రాలుతూ ఉండే చెట్ల ఆకులను, పువ్వులను నిత్యం సేకరించి వాటి ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నామని రాహుల్ అన్నారు. అలాగే వర్మి యార్డును ఏర్పాటు చేసి వర్మీ కంపోస్ట్ ను కూడా తయారీ చేస్తున్నామన్నారు. వాడేసిన ప్లాస్టిక్ బాటిళ్లను వేరే రకంగా మలిచి తిరిగి ఉపయోగిస్తున్నామని చెప్పారు.200 సంవత్సరాలు పైబడి ఉన్న ఎన్నో చెట్లు ఈ కారాగారంలో ఉన్నాయని వాటిని ప్రత్యేక శ్రద్ధతో సంరక్షిస్తున్నా మన్నారు. ఉడతలు, ముంగిసలు, గోరింకలు, రామ చిలుకలు, కాకులు, కోయిలలు, బాతులు వంటి ఎన్నో జీవజాతులు రాజమండ్రి జైల్లో హాయిగా సంచరిస్తున్నాయన్నారు.రాజమండ్రి సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ ఎం. రాజకుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, శుభ్రతకు జైల్లో నిత్యం అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి అన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ బి రత్న రాజు, పర్యావరణ మిత్ర చిలుకూరి శ్రీనివాసరావు , జైలర్లు ఇతర సిబ్బంది, పెద్ద ఎత్తున ఖైదీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోకో పెంపకాన్ని ప్రోత్సాహం అందించాలి

**కోకో సాగులో అంతర్ పంట ద్వారా అదనపు ఆదాయం**
**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా కోకో తోట పంటల విస్తరణ పై ఉద్యాన శాఖ అధికారులు దృష్టి సారించాలని ఆ తద్వారా అదనపు ఆదాయం పొందడానికి అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సూచించారు. స్థానిక కలెక్టరేట్లో కోకో క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం పై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ , 600 హెక్టార్లలో కోకో తోటలు సాగు అయ్యేలా చూడాలని , అందుకు అనుగుణంగా లక్ష్యాన్ని నిర్దేశించుసుకోవాలని పేర్కొన్నారు. ఆమేరకు రైతు లను ప్రోత్సహించే క్రమంలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. కొబ్బరి, ఆయిల్ పామ్ పంటలలో అంతర పంటగా వేసే కోకో తోటల పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా ర్యాలీలు, ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి నెల రైతులలో అవగాహనా కల్పించడం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. రైతుల క్షేత్ర సందర్శన (ఫార్మర్ విజిట్స్) తప్పక ఉండాలని చెప్పారు. కార్యాచరణ సిద్ధం చేసుకుని రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆసక్తి కలిగిన రైతుల సామర్థ్య పెంపుకై కృషి చేయాలని ఆదేశించారు. దేవరపల్లి, చాగల్లులో నర్సరీ ల ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను(ఎఫ్ పి ఓ) నాబార్డ్, నాఫెడ్, ఎన్ సి డి సి, ఎపిఎమ్ఏఎస్ వంటి ఏజెన్సీల సహకారంతో ఏర్పాటు చేయాలన్నారు. అది వీలుకాని పక్షంలో కోకో సహకార సంఘాల ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. రెండు ప్రాసెసింగ్ యూనిట్లు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి పి. సుజాత కుమారి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి ఏ. దుర్గేష్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ ఏ . శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యంఎమ్మెల్యే ఆనందరావు

ప్రజాభూమి అమలాపురం



ప్రజల సమస్యల పరిష్కారానికై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పారదర్శకతతో సత్వర పరిష్కారం చేపడతాన ని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం లో శు క్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు.ప్రజల సమస్యలకు సరైన పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం మార్గం చూపేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తానన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రజలనుండి నేరుగా వినతులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సమస్యలను బట్టి వాటి పరిష్కార సమయం ఉంటుందని అన్నారు.ప్రజలు ఇచ్చిన సమస్యల వినతులు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఆనందరావు తెలిపారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం..

### సమస్యల పరిష్కారానికై ప్రత్యేక శ్రద్ధ వహిస్తా : ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి రావులపాలెం




ప్రజల సమస్యలకు సరైన పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం మార్గం చూపేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు.నేడు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో 163 వినతులు వచ్చినట్లు తెలిపారు.సమస్యలను బట్టి వాటి పరిష్కార సమయం ఉంటుందని అన్నారు.ప్రజలు ఇచ్చిన సమస్యల వినతులు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

## యోగాంధ్ర ప్రోగ్రామ్ ను సద్వినియోగం చేసుకోండి

### వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న యోగాంధ్ర ప్రోగ్రామ్ ను విశ్వవిద్యాలయంతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలలు సద్వినియోగం చేసుకోవాలని వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా వారి సహకారంతో యోగాంధ్ర 2025లో భాగంగా ఉచిత ఆన్లైన్ యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఆన్లైన్ యోగా ప్రోగ్రామ్ కు హాజరైన వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి యోగాంధ్ర ప్రోగ్రామ్ జరుగుతుందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యోగ ఫర్ వన్ ఎర్త్ - వన్ హెల్త్ అనే నినాదంతో ఈ సంవత్సరం అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన యోగాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యమై ఆరోగ్యంగా జీవించాలన్నారు. యోగ సాధనను ప్రతిరోజు చేయడం ద్వారా ఎన్నో శారీరక, మానసిక ప్రయోజనాలు ఉన్నాయని తెలియజేశారు. తరువాత యోగా గురువు ఎన్. శివశంకరరావు దండాసనం, వృక్షాసనం, సర్వాంగాసనం, అమృతాసనం వంటి ఆసనాలు వేయించి, యోగాసనాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రైనేజీపై అక్రమలు తొలగించాల్సిందే

### సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం


### మంగళవారం నుండి పనులు ప్రారంభానికి శ్రీకారం

ప్రజాభూమి,కాజులూరు .

కాజులూరు మండలం గొల్లపాలెంలో కాకినాడ- కోటిపల్లి ఆర్ అండ్ బి ప్రదాన రహదారి వెంబడి ఉన్న డ్రైనేజీ పై ఆక్రమలు తొలగించి డ్రైన్ లో సిల్ట్ తీసేందుకు అధికారులు మంగళవారం నుంచి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు శుక్రవారం గ్రామపంచాయతీ వద్ద కార్యదర్శి కె.వి రవి ప్రసాద్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి పంచాయతీ పాలకవర్గంతో పాటు గ్రామానికి చెందిన పలువురు రాజకీయ నేతలు, వ్యాపారస్తులు, గ్రామస్తులు హాజరయ్యారు. దీంతో సమావేశంలో డ్రైనేజీ పై ఆక్రమణలు కారణంగానే డ్రైనేజీలో సిల్ట్ తీయడానికి వీలు పడతలేదని కొద్దిపాటి వర్షానికి రహదారిపై నీళ్లు నిలబడి పోవటం, ప్రయాణికులకు సైతం అసౌకర్యం కలిగించడాన్ని సమావేశానికి హాజరైన వారందరూ కూలంకషంగా చర్చించుకున్నారు. దీంతో సమస్య ఇది ఏఒక్కరిదీ కాదని ప్రజలు సమస్యగా భావించి దీన్ని ప్రతి ఒక్కరు అంగీకరించి తీరాల్సిందేనని ఒక నిర్ణయానికి వచ్చి సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరు ఏకగ్రీవంగా ఆక్రమణలు తొలగించి డ్రైన్ లో సిల్ట్ తీయడానికి ఆమోదించారు. అయితే ఇదే సమస్యపై ఏళ్ల తరబడి పంచాయతీలో పలు సందర్భాల్లో పలుమార్లు తీర్మానాలు చేసినప్పటికీ ఏదో రూపంలో ఆటంకాలు ఏర్పడుతూ ఇప్పటివరకు ఈ ఆక్రమణపై అదికారులు ఏవిధమైన చర్యలు తీసుకోలేకపోయారు. ఎట్టకేలకు ఆక్రమణలు తొలగించడానికి సైతం సమావేశాని హాజరైన ప్రతి ఒక్కరు ఆమోదించటం ఇది మంచి శుభ పరిణామని సమావేశానికి హాజరైన పాలకవర్గం , ప్రజాప్రతినిధులు తోపాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మంగళవారం నుండి పనులు ప్రారంభం: కార్యదర్శి రా రవి ప్రసాద్.

గొల్లపాలెంలో డ్రైనేజీ పై ఆక్రమలు తొలగించడానికి శుక్రవారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించడంతో మంగళవారం నుండి పనులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి కెవి రవి ప్రసాద్ ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియజేశారు. శని ఆది సోమ వారాల్లో నేరుగా వ్యాపారస్తులను కలిసి విషయం తెలియజేసి వారి నుండి సంతకాలు సైతం తీసుకుని పనులు ప్రారంభిస్తామన్నారు. గ్రామంలో దండోరా వేయిస్తుంటే సరిగా వినబడటం లేదని తమకు తెలియలేదని తరచూ పలువురు తెలియజేయడాన్ని దృష్టిలో పెట్టుకుని తాము ఇలా చేస్తున్నామని కార్యదర్శి స్పష్టం చేశారు. గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్నమౌనిక, తాడి వాసు రెడ్డి, మాజీ సర్పంచ్ పోతురాజు బాబురావు, కూటమి నేతలు గుబ్బల ఏసురాజు, తోట కృష్ణ అంగర క్రిష్ణ,అంగర శ్రీను,కోకా హరి, పిల్లారి శెట్టి రామచంద్రరావు,వడ్డాది ధరణి వడ్డి వీరబాబు,గొల్లపల్లి చిన్న, శాఖ శ్రీ రామ్,పలి వెల రాజు,వనమాడి శ్రీను,మాతా నాగరాజు,బిరుదా రమేష్,కొలిశెట్టి స్వామి,రెడ్డి వెంక టేశ్వరరావు,జొన్నక్కూ వెంకటేశ్వరావునక్కా శ్రీను,అత్తిలి వెంకటరమణ,కామ రాజు, బొమ్మిడి శీను ,బొమ్మిడి సోమాలమ్మ, జనపల్లి భీముడు తదితరులు సమావేశానికి హాజరైన వారిలో ఉన్నారు.



## రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ: జెసి టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం




డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అత్యంత పారదర్శకంగా రేషన్ దుకాణాల ద్వారా కార్డు దసరులందరికి సరుకుల పంపిణీని పునః ప్రారంభిం చడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ టి నిశాంతి స్పష్టం చేసారు. కార్డుదారులందరికి నిత్యా వసరాలు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీ చేసేందుకు శుక్రవారం స్థానిక కలెక్టర కార్యాలయం నందు ఎల్పిజి , మరియు రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించి డీలర్ల ద్వారా రేషన్ సరఫరా దీపం-2 సిలిండర్ ఖరీదు ముందస్తుగానే ఆన్లైన్లో ల బ్ధిదారులు ఖాతాకు జమ చేయడం డెలివరీ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీన పండగ వాతా వరణంలో రేషన్ షాపులను పునః ప్రారంభించాలన్నారు. జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ అందరి సమన్వయంతో ఆదర్శంగా పని చేస్తుందన్నారు. రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని డీలర్లు ఒక సేవా కార్యక్రమంగా మానవసేవ మాధవ సేవగా భావించి ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఎల్పీజీ డీలర్లు డెలివరీ ఇబ్బంది ద్వారా ఆన్లైన్ చెల్లింపులు నిర్వహించి రసీదులు జారీ చేస్తూ ఆ మేరకే చార్జీలు వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని లబ్ధిదారుల నుండి అదనపు చార్జీలు అంతస్తులు పేరిట వసూలు చేస్తే చర్యలు గైకొనాలని, లబ్ధిదారుల నుండి ప్రభుత్వం ఆర్టిజిఎస్ ఐవిఆర్ఎస్ వ్యవస్థల ద్వారా ప్రజాభిప్రాయాల సేకరణలో అధిక ధరలు పేరిట అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. ప్రస్తుతం గ్రామ సచివాలయం ద్వారా కొత్త రేషన్ కార్డులు జారీ, మార్పులు చేర్పులు సంబంధించి విధి విధానాలు అందుబాటులోకి వచ్చా యన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డీఎస్ఓ ఉదయ భాస్కర్ మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ ప్రక్రియలో కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా రేషన్ దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేసేందుకు పూర్తి స్థాయిలో ఈ నెలాఖరు నాటికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. రేషన్ దుకాణాల ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థపై కార్డుదారులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్ దుకాణాలు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు పౌర సేవలు అందించాలన్నారు. ఏదైనా సాంకేతిక సహకారం కావాలంటే టీమ్ లు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ-పోస్, వెయింగ్ మెషీన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే సేవల విషయంలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఉండేలా చర్యలు తీసుకుంటోందని, నేరుగా రేషన్ కార్డుదారుల నుంచి అభిప్రాయాలు తీసుకొని, ఎప్పటికప్పుడు విశ్లేషించడం జరుగుతోందన్నా రు. నిబంధనలను ఉల్లంఘించిన రేషన్ డీలర్ల పై ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కుమారి ఎం బాల సరస్వతి, ఎల్పీజీ డీలర్ల ప్రతినిధి త్రినాథ్, రేషన్ డీలర్ల ప్రతినిధి రమణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని యోగాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం : జె సి టి నిశాంతి

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్రాన్ని యోగాంధ్రప్రదే శ్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు ప్రత్యేక యోగా అభ్య సన అవగాహన కార్యక్రమా లు నెల రోజులపాటు అందరి భాగస్వామ్యంతో నిర్వ హించాలని ప్రభుత్వం ఆదేశించిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా జా యింట్ కలెక్టర్ టి నిషాంతి అన్నారు శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నం దు జిల్లా స్థాయి అధికా రుల సమన్వయ సమా వేశం నిర్వహించి యోగ అభ్యసన శిక్షణ కార్యక్ర మాల విధి విధానాలు గూర్చి సమీ క్షించి విధులు బాధ్యతలను కేటాయించారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్క రించుకొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్ర మంలో భాగంగా జిల్లాలో నెల రోజులపాటు యోగా సాధన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు జూన్ 21న రికార్డు స్థాయిలో యోగా చేయించాలనే లక్ష్యంలో భాగంగా ప్రతిరోజు ఉదయం 7 నుంచి 8 మధ్య యోగా సాధన కార్యక్రమాలు చేపట్టాలన్నారు అటు పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి చేసే క్రమంలో జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో నూ, ప్రముఖ దేవాలయా లలోనూ యోగ కార్యక్ర మాలు నిర్వహిం చాలని పర్యాటక దేవాలయ సిబ్బందిని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమాలలో యోగమాస్టర్ ట్రైనీలు ద్వారా వివిధ దశలలో ఐదేసి రోజులు పాటు శిక్షణలను ఇప్పిస్తూ కీలక భూమిక పోషించాలన్నారు

ప్రజల్లో యోగా పట్ల సంపూర్ణమైన అవ గాహన కల్పించాలని ఆదేశించారు ఈనెల. 27 న మాస్ మీడియాకు యోగాతో అనారోగ్యాన్ని జయించిన, యోగా సాయం తో విజయ తీరాలకు చేరిన కథనాలు విడుదల చేయాలని అదే రోజు మాస్ ర్యాలీ అధి కారులు ప్రజాప్రతిని ధులతో నిర్వహించాలన్నారు ఈనెల 27, జూన్ 3, జూన్ 16 యోగాంధ్రపై క్యాంపెయిన్ పర్యాటకుల ద్వారా చేప ట్టాలన్నారు. ఈనెల 28 మండల స్థాయిలో ర్యాలీలు నిర్వహించాలన్నారు జూన్ 2 వ తేదీ రంగోలి పోటీలు, జూన్ 4 వ తేదీ గ్రామ మున్సిపల్ స్థాయిలలో కార్యక్రమాలు, జూన్ 5 నుండి 7వ తేదీ వరకు స్వయం సహాయ సంఘాలతో, జూన్ 13న రైతుల యోగ, జూన్16వ తేదీ ఫ్యామిలీ యోగ, జూన్ 17వ తేదీ స్పెషల్ యోగ వరుసగా జూన్ 21 వరకు వివిధ యోగా కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత శాఖల అధి కారులను ఆదేశించారు.కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరిని యోగా అభ్యాసన కొరకు నమోదు చేయిం చాలని వారంతా సాధన చేసేలా చూడాలని సూచించారు. యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాక మా నసిక శారీరక ఆరోగ్యాన్ని కలిగించే సాధనంగా ప్రతి ఒక్కరు గుర్తెరిగి ఆచరిం చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, సిపిఓ వెంకటేశ్వర్లు, డ్వామా పిడి మధుసూదన్ ఆయుష్ మెడికల్ అధికారి విజయ్ కుమారి దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి సత్యనా రాయణ, డిఐపి ఆర్ఓ కె లక్ష్మీనా రాయణ డిఇఓ షేక్ సలీం భాష, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

## యోగా అవగాహన కోసం స్వచ్ఛందంగా ముందుకు రావాలి

**ఇందులో భాగస్వామ్యం అయ్యే వారి వివరాలు**

**www.yogandhra.ap.in నమోదు చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొనే వారంతా తప్పనిసరిగా తమ వివరాలు తప్పనిసరిగా www.yogandhra.ap.in వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

2025 జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలన్నారు . ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యోగాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో ప్రజలంతా భాగసా ్వములు కావాలని కలెక్టర్ కోరారు. యోగా కార్యక్రమం లో పాల్గొనే వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకున్న తదుపరి, వారికి ఐదు రోజుల శిక్షణ ఉంటుందన్నారు. తదుపరి వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను జారీ చేస్తారని తెలియజేశారు. యోగ పై తూర్పు గోదావరి జిల్లా లో పోటీలు నిర్వహిస్తారని, జిల్లా స్థాయి విజేతలకు జూన్ 21న ప్రధానమంత్రి హాజరయ్యే విశాఖపట్నం కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలియజేశారు.

www.yogandhra.ap.in వెబ్ సైట్ లో రిజిస్ట్రేషన్ ట్యాబ్ కింద పేరు, ఆధార్ నంబర్, మొబైల్ నెంబర్, చిరునామా తదితర వివరాలతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు.గ్రామ, వార్డు సచివాలయాల్లో కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు. ప్రధాని కార్యక్రమంలో పాల్గొనాలన్న ఆసక్తి కలవారు రిజిస్ట్రేషన్ సమయంలో సంబంధిత వాళ్ళ వివరాలతో విశాఖపట్నం ఆప్షన్ ఎంచుకోవచ్చని చెప్పారు. మానసిక, శారీరకఆరోగ్యానికి, వ్యాధుల నివారణకు యోగ దోహదం చేస్తుందని, కనుక ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవనంలో భాగంగా చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ప్రాబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తాం

**ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించిన కఠిన చర్యలు తప్పవు..**

**జిల్లా ప్రావిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారిని సిహెచ్ లావణ్య...**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



తూర్పు గోదావరి జిల్లా లోని మద్యం షాపులు మరియు రెస్టారెంట్ అండ్ బార్స్ నిబంధనలకు అనుగుణంగా పనిచేసే విధంగా చూడడానికి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో నైట్ పెట్రోలింగ్ నిర్వాహించడం జరుగుతుందని , ఈ కార్యక్రమంలో భాగంగా అన్ని ఎక్సైజ్ స్టేషన్ ల లో ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది వారి పరిధిలో ఉన్న షాపులు మరియు బార్లు అన్ని నిబంధనలు పాటించే విధంగా రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహిస్తారనీ జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి సీహెచ్ లావణ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు.ఇందులో భాగంగా సమయపాలన, ఎ డి వి క్ర య ా ల ం , ఎమ్మార్పీ కి మించి అమ్మకాలు లేకుండా చూడటం, అనధికార సిట్టింగ్లను నివారించడం షాపు పరిసరాలన్నీ శు భ్రంగా ఉంచడం, షాపు నందు రికార్డులు సమర్ధ వంతంగా నిర్వహించడం సీసీ కెమెరాల పనితీరును పరిశీలించటం వంటి ప్రధానమైన నిబంధనలో కచ్చితంగా అమలు అయ్యేందుకు చర్యలు, పర్యావరణ చెయ్యడం జరుగుతుందని వెల్లడించారు. ఇందుకుగాను ప్రతి కానిస్టేబుల్ కు మూడు లేదా నాలుగు షాపుల బాధ్యతను అప్పగించడం, అయినది. సబ్ ఇన్స్పెక్టర్, ఇన్సపెక్టర్స్ మరియు సహాయ ఎక్సైజు పర్యవేక్షకులు ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తామని తెలియ చేశారు.మరింత పకడ్బందీగా నిర్వహించేందుకుగాను ఎక్సైజ్ "ఐ" అనే మొబైల్ అప్లికేషన్ కూడా త్వరలో ఎక్సైజ్ శాఖ తీసుకురావడం జరుగుతుందన్నారు . ఈ యాప్ ద్వారా మద్యం షాపు మరియు బార్లలో జరిగే అన్ని కార్యకలాపాలను నేరుగా పర్యవేక్షణ చెయ్యడం, ఈ నైట్ పెట్రోలింగ్ కార్యక్రమాన్ని ఉన్నతాధికారులై నటువంటి ఎక్సైజ్ సూపరింటెండెంట్ , అసిస్టెంట్ కమిషనర్ , డిప్యూటీ కమిషనర్లు కూడా ప్రత్యక్షంగా పాల్గొని సిబ్బంది పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఎక్సైజ్ నేరాలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే మా టోల్ ఫ్రీ నెంబరు 14405 కి కాల్ చేసి తెలియజేయవచ్చు అని విజ్ఞప్తి చేశారు. మద్యం షాప్స్ లలో ఎటువంటి లైసెన్స్ నిబంధనలు ఉల్లంఘించినా, అటువంటి వారిపై చర్యలు తప్పవు అని జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సూపరింటెండెంట్ హెచ్చరించారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించిన దేవాదాయ శాఖ కమిషనర్

### మాస్టర్ ప్లాన్ రూపాకల్పనకి కృషి రామచంద్రమోహన్, ఎమ్మెల్యే సత్యానందరావు

ప్రజా భూమి ప్రతినిధి ఆత్రేయపురం



కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని దేవాదాయ శాఖ కమిషనర్ కె రామచంద్ర మోహన్ మరియు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సందర్శించారు. ముందుగా ఇరువురు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ఆలయ మరియు దేవస్థానం ప్రాగణంలోని వసతులను,సేవలను పరిశీలించారు.మాస్టర్ ప్లాన్ రూపకల్పన కృషి చేస్తున్నట్టు తెలిపారు.మరింత మెరుగైన సౌకర్యాలు, వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ రామచంద్రమోహన్,ఎమ్మెల్యే సత్యానందరావు అధికారులను ఆదేశించారు.

## హనుమాన్ శోభయాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు హిందూ జేపీసీ నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

గురువారం హనుమాన్ జయంతి పురస్కరించుకొని జరిగిన హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, ఉపాధ్యాయ సంఘ నాయకులకు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాల వారికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని హిందూ జేఏసీ నాయకులు గజ్జల ఆదినారాయణ రెడ్డి, రవికుమా ర్, చెన్నూరు కార్తీక్, ప్రేమ్ రెడ్డి, మహేంద్ర, నవీన్ అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ హనుమాన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ర్యాలీ దిగ్విజయం గా కొనసాగిందని వారన్నారు. ఈ ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ర్యాలీని నిర్వహించారని వారన్నారు. ఈ వ్యాలీ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా మన్నారు. హిందువుల ఐక్యతను గురువారం జరిగిన ర్యాలీలో చాటడం జరిగిందన్నారు. ఎన్నడూ లేని విధంగా వేల మంది భక్తులు శోభాయాత్రలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంకా ముందు ముందు జరగబోయే పండుగలు రెట్టింపు ఉత్సాహంతో హిందువులు కదం తొక్కాలన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఈ ర్యాలీని విజయవంతం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

## డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదు.



ప్రజా భూమి తొండూరు

స్థానిక తొండూరు మండలంలో గల పోలీస్ స్టేషన్ నందు ఎస్సై ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా వాహనాలు నడిపేవారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మద్యం సేవించి వాహనం నడుపుట చట్టరీత్యా నేరము కావున ప్రతి ఒక్కరూ సీటు బెల్టు మరియు టూ వీలర్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని తెలిపారు. అలాకాకుండా లైసెన్సు లేకుండా వాహనాలను నడుపుతున్న వారిపై జరిమానా విధించి మైనర్లకు, చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడువారి తల్లిదండ్రులు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## అదుపు తప్పి చెట్టును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### రాజు పేట వద్ద తప్పిన ప్రమాదం: ప్రయాణికులు సురక్షితం



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారిమఠం నుండి బద్వేల్ వెళు న్న ఆర్టీసీ బస్సు, రాజుపేట సమీపంలోని కాశినాయన ఆలయం వద్ద ప్రమాదకర మలుపులో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కానుగ చెట్టును, ఢీకొని ముళ్లపదల్లోకి దూసుకెళ్లిన ఘటన గురువారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న ప్రయాణికులెవరూ గాయపడకపోవడం అదృష్టకరంగా మారింది. బస్సుకు సంబంధించిన ముందు భాగం మరియు అద్దాలు కొంత మేరకు దెబ్బతిన్నాయి. డ్రైవర్ మలుపును గమనించకపోవడమే ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు. ఈ కాశినాయన గుడి మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు లేకపోవడం వల్ల గత నెలలో ఒక ఆటో కూడా ప్రమాదానికి గురైంది అని అదే చోట ఇప్పుడు ఆర్టీసీ బస్సు ప్రమాదానికి లోనవ్వడంతో వాహనదారుల్లో ఆందోళన నెలకొంది. ప్రాంతంలోని ప్రజలు, వాహనదారులు సంబంధిత అధికారులు తక్షణమే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## భక్తిశ్రద్ధలతో సీతారామ లక్ష్మణ సమేత ధ్వజ ప్రతిష్ట మహోత్సవం



ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ళ పట్టణంలోని మూలవీధి శుక్రవారం శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ధ్వజ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమము శ్రీశ్రీశ్రీ శివరామనంద సరస్వతీ స్వామి వారి ఆధ్వర్యంలో చాలా అంగరంగ వైభవముగా జరిగినది. ఈ పూజా కార్యక్రమములలో పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు, భక్తాదులు తదితరులు పూజా కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకోవటం జరిగినది. తదనంతరము ఆలయ పెద్దలు శ్రీశ్రీశ్రీ శివరామానంద సరస్వతి స్వామిని, పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడుని బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డిని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు బజార్ వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు


### - ఏపి రైతు బజార్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిణి మాధవి లత



ప్రజాభూమి, వేంపల్లె

రైతు బజార్ ని వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఏపి రైతు బజార్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిణి మాధవి లత అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని రైతు బజార్ ని సందర్శించారు. అక్కడ ఉన్న స్టాల్స్ ఇతరత్రా సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కడప, వేంపల్లె రైతు బజార్ లని పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. దళారుల వద్ద మోసపోకుండా ఉండేందుకు రైతు బజార్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వినియోగదారులకు కూడా తక్కువ ధరలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులో ఉంటాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 125 రైతు బజార్ లు ఉన్నాయని, వీటిలో ఉన్న స్టాల్స్ ని రైతులకు ఉచితంగా ఇస్తామన్నారు. అలాగే రైతు బజార్ ని త్వరగా ప్రారంభించి వినియోగంలోకి తేవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారిణి బత్తల రుచిత తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేజర్ పంచాయతీలో పవర్ కట్



ప్రజా భూమి ముద్దనూరు

నేడు మేజర్ పంచాయతీలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపీ డీ,సీ,ఎల్, ఏఈ శ్రీనివాస్ రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక శివాలయం నుండి నల్ల పల్లె వాగు వరకు జరుగుతున్న ఆధారాలు విస్తరణలో భాగంగా పాత విద్యుత్ స్తంభాలు తీసివేయడం కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం తదితర విద్యుత్ పునరుద్ధరణ ఉంటుందని తెలిపారు. శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు గమనించగలరని ఆయన తెలిపారు.

## చంద్రబాబు గారు!నూర్ భాషా సంఘీయులకు ఇచ్చిన హామీ నెరవేర్చేది ఎన్నడూ ?

### రాష్ట్ర నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఓతూరు రసూల్

ప్రజాభూమి, పులివెందుల



ఎన్నికలకు ముందు నూరు బాషా సంఘీయులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారు అని రాష్ట్ర నూర్ భాషా సంక్షేమ సంఘం అధ్యక్షుడు,ఉమ్మడి కడప జిల్లా నూర్ భాషా సంఘీయులు ఓతూరు రసూల్, ఫక్రుద్దీన్ లు ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు నాయుడు కడప పట్టణములో నూర్ భాషా సంఘీయులకు మా ప్రభుత్వము వచ్చిన వెంటనే వంద కోట్లు,3 ఎమ్.యల్.సి, నామినేటెడ్ చైర్మెన్లు, వివిధ మార్కెట్ యార్డు చైర్మెన్ లు ఇస్తామని హామి ఇవ్వడం జరిగిందని,కాని తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసి సంవత్సర కాలము అవుతున్న నిధులు కేటాయించ లేదని,పదవులు కూడా ఇవ్వకుండా నూర్ భాషా సంఘీయులకు మోసం చేశారన్నారు. 25 లక్షల 82, 000 మంది నూరు బాషా సంఘీయులతో ఓట్లు వేయించుకొని పదవులు అనుభవిస్తున్నారే తప్ప నూర్ భాషా సంఘీయులకు ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు. నూర్ భాషా సంఘీలకు ఇచ్చిన హామీలలో భాగం గా ఈ 27 వ తేదీ లోపు 100 కోట్ల రూపాయలు, పదవులు నూర్ భాషా సంఘీయులకు కేటాయించా లని, లేనిపక్షంలో వైయస్ఆర్ పార్టీ, నూర్ భాషా సంఘము అధ్వర్యంలో విజయవాడలో ఆర్.టి.సి బస్టాండు వద్దనున్న వైయస్ఆర్ విగ్రహం దగ్గర రిలే దీక్షకు లు చేపడతామని ఆయన తెలిపారు.

## మనసున్న మహారాజు వైయస్ రాజారెడ్డి :ఘనంగా వైఎస్ రాజారెడ్డి వర్ధంతి వేడుకలు


ప్రజాభూమి, పులివెందుల



మనసున్న మహారాజు వైఎస్ రాజారెడ్డి అని మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డా వరప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డి, జే సి ఎస్ ఇంచార్జ్ పార్లపల్లె కిషోర్, కౌన్సిలర్ కోడి రమణ లు అన్నారు. శుక్రవారం పాత ఎమ్మెల్యే కార్యాలయం వద్ద వారు వైయస్ రాజారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని వైఎస్ రాజారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు అప్పట్లో వైయస్ రాజారెడ్డిని పెద్దాయనగా పిలిచే వారన్నారు. వైయస్ రాజారెడ్డి బ్రతికున్న కాలంలో ఈ ప్రాంత ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచే వారన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆయనతో మొరపెట్టుకునే వారన్నా రు. పెద్దాయన పులివెందుల ప్రాంతంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరిస్తూ ప్రజలలో మనసున్న మారాజుగా పేరు తెచ్చుకున్నారని వారు గుర్తు చేశారు. పులివెందుల కే పెద్దాయన పులిలా ఉండేవారన్నారు. ఈ కార్యక్రమంలో అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ ప్రసాద్, మాజీ డైరెక్టర్ అంబకపల్లి నారాయణస్వామి,రాజశేఖర్ రెడ్డి, కోఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, దూదేకుల సంఘ అధ్యక్షుడు ఓతురు రసూల్,వైకాపా నాయకులు దేరంగుల చంద్రమౌళి, మారుతీ రెడ్డి, వీరారెడ్డి, పద్మనాభ రెడ్డి,రవి, ఫక్రుద్దీన్, సూరి, సోఫాల వీరా, శ్రీరాములు, కనక, బాల అశ్వర్థరెడ్డి, కోళ్ల భాస్కర్, రవి, ఆదినారాయణ రెడ్డి,తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాంధ్ర ను విజయవంతం చేయండి: ఆయుర్వేద వైద్యులు డాక్టర్ పల్లా మహేష్

ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం



బ్రహ్మంగారి మఠం వీర బ్రహ్మేంద్ర పార్క్ ధ్యాన మందిరం నందు నేటితో ప్రారంభమై సుమారు నెలరోజులు పాటు సాగే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మహేష్ పల్లా పిలుపునిచ్చారు. యోగాంధ్ర 2025 పేరున జరిగే ఈ మిషన్ పై ప్రజల్లో చైతన్యాన్ని కలిగించడానికి స్థానిక వీరబ్రహ్మేంద్ర పార్క్ నందు ఉన్నటువంటి ధ్యాన మందిరంలో నేడు ప్రారంభమై కౌంట్ డౌన్ మొదలై జూన్ 21 తో ముగుస్తుంది అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం విశాఖపట్నంలో ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరై జరుపుకునేందుకు ఏర్పాటు చేస్తున్నారు .రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మందితో వివిధ చోట్ల ఈ కార్యక్రమం నిర్వహించేలా ఏర్పాటు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు ఆహ్వానం మేరకు ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమానికి ప్రధాని మోడీ ముఖ్యఅతిథిగా హాజరుకానునట్లు తెలిపారు సమకాలీన జీవన ఆరోగ్య సమస్యలకు ,సమగ్ర పరిష్కార మార్గానికి, మానసిక ఆరోగ్య సమస్యలకు యోగ ఎంతగానో దోహద పడుతుందన్నారు.

ఈ అవకాశాన్ని మండల స్థాయిలో ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయుష్ వైద్యులు డాక్టర్ మహేష్ పల్లా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కొరకు (క్యూఆర్ కోడ్ ద్వారా) ఆయుర్వేద వైద్యశాల యందు సంప్రదించగలరు. ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకొనిన యెడల ప్రభుత్వం వారు డిజిటల్ సర్టిఫికెట్ జారీ చేయదురు అని యోగ ప్రాక్టీస్ ఉ.11.00 నుండి ఉ.11.45 నిముషాల వరకు ఉంటుందని శిక్షణ కేంద్రం ధ్యాన మందిరం ,వీరబ్రహ్మేంద్ర పార్క్, బ్రహ్మంగారిమఠంయోగ మాస్టర్ ట్రైనర్ పత్తి.సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడును అని తెలిపారు.

## పరిష్కారం కానీ సమస్యలు తెలుసుకునేందుకే విద్యుత్ లోక్ అదాలత్

### మీ సమస్యను మా సమస్య గా భావించి తప్పకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తాం

### విద్యుత్తు శాఖ కార్య నిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల నియోజకవర్గంలో ఎన్నో సంవత్సరా ల తరబడి పెండింగ్లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కారం వాటిని తెలుసుకునేందుకే విద్యుత్ ఆదాలతు నిర్వహిస్తున్నట్లు విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శు క్రవారం అంబకపల్లె రోడ్డు లోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ కళావేదికలో విద్యుత్ లో అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్పర్సన్ శ్రీనివాస్ ఆంజనేయమూర్తి రిటైర్ జడ్జి ఆర్థిక సభ్యులు రామ్మోహన్ రావు సాంకేతిక సభ్యు లు ఎస్ఎల్ అంజన్ కుమార్ స్వతంత్ర సభ్యులు విజయలక్ష్మిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ లో లుక్ అదాలత్ ఇద్దరు వినియోగదారులు తమ సమస్యలను తీసుకురా వడం జరిగిందన్నారు. ఒక రైతు అడిషనల్ లోడ్ కోసం2001లో దరఖాస్తు చేసిన ఇప్పటివరకు ట్రాన్స్ఫార్మర్ ఇవ్వలేదు మా సమస్యను పరిష్కరిం చలేదని వారి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే మరొక వ్యక్తి 2021లో విద్యుత్ బిల్లులు అధికంగా రావడం జరిగిందని లోకదాలతో పరిష్కరించాలని తమ సమస్యలు విన్నవించారు. దీనికి అధికారులు స్పందించి విద్యుత్ వియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సమ్మె అధికారులకు సూచించారు. మీ సమస్యను మా సమస్యగా భావించి తప్పకుండా తగు న్యాయం చేస్తామని వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీలు గురు మోహన్ రెడ్డి,నాగేంద్ర, ఏఈలు జగదీశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం, హత్యకు పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్. మహబూబ్ బాషా

ప్రజాభూమి, పెండ్లిమర్రి



వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలంలోని ఏం.కంబాల దీన్నే గ్రామంలో చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన దుర్ఘటన చాలా బాధాకరం అని పెండ్లిమర్రి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైలవరం మండలంలోని ఎం. కంబాల దీన్నే గ్రామంలో ఓ మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి అపై హత్య చేసి చంపడం మానవ సమాజం సిగ్గుపడేలా ఉందని అత్యాచారానికి హత్యకు పాల్పడిన వ్యక్తిని రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## పిచ్చి కుక్క స్వైర విహారం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోని కొత్త ఆర్టీసీ బస్టాండ్ లో పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ అక్కడే స్వీపర్ గా పని చేస్తున్న ప్రశాంతి ని పిచ్చికుక్క కరవడంతో గాయాలయ్యాయి. అక్కడే ఉన్న ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కుల్లాయప్ప ఆసుపత్రికి తరలించారు. బస్టాండులో ఉన్న ప్రయాణికులను పిచ్చికుక్క కరిచేందుకు ప్రయత్నించిందని అక్కడున్న ప్రయాణికులు పిచ్చి కుక్కను వెంట పడడంతో పారిపోయిందని ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి బస్టాండ్ లో ఉన్న కుక్కలను తరలించాలని ప్రయా ణికులు కోరుతున్నారు.

## యోగ నిత్య జీవితంలో భాగం కావాలి

### - డి యం హెచ్ ఓ డా.ఈబి. దేవి

ప్రజాభూమి, అనంతపురము

అంతర్జాతీయ యోగ దినోత్సవం (జూన్ 21 ,2025 .)కార్యక్రమంలో భాగంగా "యోగాంధ్ర" మాసోత్సవం (21/5/2025 నుండి 21/6/2025) కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు అనంతపురంలో నీలం సంజీవరెడ్డి స్టేడియం నందు యోగ కార్యక్రమం ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి, యోగాంధ్ర కార్యక్రమం జిల్లా నోడల్ అధికారి డా ఈబి. దేవి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల ఆదేశాలు మేరకు "యోగ ఫర్ వన్ ఎర్త్ , వన్ హెల్త్ "అన్న నినాదం యోగాఫర్ సెల్ఫ్ అండ్ యోగ ఫర్ సోసైటీ"అన్న లక్ష్యం తో ఈ నెల మే 21 తేదీ నుండి జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోస్తావం వరకు జిల్లా యందు ప్రతి రోజు జిల్లా స్థాయి నుండి గ్రామస్థాయి వరకు యోగ తరగతులు వివిధ ప్రాంతాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే యోగ ద్వారా అనేక రకాల జబ్బులను ముందుగానే నివారించుకోవడం జరుగుతుందని, నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని, కనుక ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఒక గంట పాటు యోగ చేసుకోవాలని, దీని వలన మానసిక, శారీరక ఆరోగ్యం పొందడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైయినింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ కోటిరెడ్డి ,డి ఎస్ పి వాసుదేవ్ , ఆర్ ఐ వేణుగోపాల్ , ఇతర పోలీస్ సిబ్బంది , వాకర్స్, ఆయుష్ జిల్లా అధికారి లాల్యా నాయక్, డా రామ్ కుమార్ , డా నారాయణస్వామి, సర్వశిక్ష ఎపి సి శైలజ ,డి పి ఆర్ ఓ గురుస్వామి ,యోగ మాస్టర్లు గురురాజారావు , రాజారెడ్డి , నరసింహారెడ్డి ,డెమో త్యాగరాజ్ , ఆరోగ్య బోధన అధికారి గంగాధర్ , జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్ మొదలగువారు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శాశ్వత బహుకరణ



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పట్టణంలో హనుమాన్ జయంతి సందర్భంగా జరుగుతున్న హనుమాన్ శోభాయాత్రకు సహకరిస్తూ నిన్నటి రోజున జరిగిన శోభాయాత్రకు ఆకర్షితుడై సుమారు లక్ష రూపాయల విలువగల 15 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహాన్ని శాశ్వతంగా బహుకరించడానికి సహకరించిన హేమ సాయి మారుతి టెంట్ హౌస్ అధినేత చల్లా సుబ్బారెడ్డి కి పట్టణ హిందూ సంఘాల తరఫున, హనుమాన్ శోభాయాత్ర ఉత్సవ కమిటీ తరఫున హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు. తెలిపారు

# హెలిఫ్యాడ్ స్థల పరిశీలన చేస్తున్న తలశిల, బుచేపల్లి, అన్నా, ఉడుమల



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం పొదిలి టౌన్ నందు పొగాకు గిట్టుబాటు ధరకల్పించా లని కోరుతు ఈ నెల 28వ తేదీన రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి వర్యులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మార్కాపురం నియోజకవర్గ పరిధిలోని పొదిలి పట్టణానికి విచేయుచున్న సందర్భంగా హెలిఫ్యాడ్ స్థల పరిశీలన చేస్తున్న జగన్ మోహన్ రెడ్డి ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శాసనమండలి సభ్యులు తలశిల రఘురామ్ ,ప్రకాశం జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,దర్శి శాసనసభ్యులు బుచేపల్లి శివప్రసాద్రెడ్డి ,గిద్దలూరుమాజి. శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు కంభం మాజి శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసరెడ్డి,ఒంగోలు నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త చుండూరి రవి గారు,ప్రకాశం జిల్లా మాజి పి.డి.సి.సి.చైర్మన్ వై. ఎమ్.ప్రసాద్ రెడ్డి(బన్నీ)నాయకులు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి నాయకుడిని పరామర్శించిన పులివర్తి వినీల్ బాబు..!



ప్రజాభూమి, చంద్రగిరి:

చిన్నరామాపురం పంచాయతీ, భీమవరం గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ ఎం పి టి సి హేమాద్రి నాయుడు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినిల్ బాబు ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న హేమాద్రి నాయుడు ని పరామర్శించి,వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు,బాలకృష్ణమూర్తి,తో పాటు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా దివాకర్ రెడ్డి ప్రమాణస్వీకారం





ప్రజా భూమి,తిరుమల,


టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యునిగా తుడ ఛైర్మన్ శ్రీ దివాకర్ రెడ్డి శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి చెంత టిటిడి అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ దివాకర్ రెడ్డి శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం అదనపు ఈవో శ్రీవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, బోర్డు సెల్ డిప్యూటీ ఈఓ శ్రీమతి ప్రశాంతి, విజిఓ శ్రీ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి: కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజా భూమి,తిరుపతి

ప్రజలకు అన్నా క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన ఆహారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని అన్నా క్యాంటీన్లను, తిమ్మినాయుడు పాలెం వద్ద అభివృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్యం ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లలో పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తిమ్మినాయుడు పాళెం ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, ఏసిపి మూర్తి, డి.ఈ. రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.





# ఘనంగా ప్రారంభమైన సిపిఎల్ సీజన్ వన్ ..! -జాతీయస్థాయిలో ఆడేందుకు సిపిఎల్ పునాది కావాలి

**కమిషనర్,తుడా ఉపాధ్యక్షులు మౌర్య ..**
**-సిపిఎల్ ద్వారా ఏపీఎల్,ఐపిఎల్, జాతీయ స్థాయికి అవకాశం ..**
**-జిల్లానుంచిఎక్కువమందిఐపిఎల్ ఆడాలన్నదే లక్ష్యం..**
**సిడిసిఏ జిల్లా అధ్యక్షులు విజయకుమార్..**



ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుపతి):

రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తిరుపతి ఎస్వి స్టేడియం వేదికగా నిర్వహిస్తున్న చిత్తూరు ప్రీమియర్ లీగ్ సీజన్-1(సిపిఎల్) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నగరపాలక సంస్థ కమిషనర్,తుడ ఉపాధ్యక్షులు మౌర్య ఏసీఏ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్,చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్(క్రికెట్ విజయ్), కార్పొరేటర్లు నరసింహ చారి, నరేంద్ర,గ్యారీసన్ కాంట్రాక్టర్ హేమంత్ కుమార్ రెడ్డి,ఎడిఫై డైరెక్టర్ ప్రణీత్,మారుతి హాస్పిటల్ అధినేత డాక్టర్ మారుతి కృష్ణతో కలిసి సిపిఎల్-1 ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఐపీఎల్ స్థాయిలో తిరుపతిలో సిపిఎల్ నిర్వహించడం నిజంగా అభినందనీయమన్నారు.ఈ టోర్నీలో రంజి,స్టేట్,డిస్టిక్ క్రీడాకారులు ఆడుతుండడం ఎంతో గొప్ప విషయం అని,ఇదివారి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సీపీఎల్ క్రీడాకారులకు పునాదికావాలని ,క్రీడాకారులు తమ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నానన్నారు.



సీడీసీఏ అధ్యక్షులు విజయకుమార్(క్రికెట్ విజయ్) మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భారదేశానికి ఆడాలని క్రికెట్ ఆడుతున్నానుఅంటారు కానీ, అది ఎలా సాధించాలి అనే దానిపై చాలామందికి అవగాహనలేదన్నారు.సరైన అవకాశాలు లేకపోవడంఇన్ఫ్రాస్ట్రక్చర్ లేకపోవడం, కూడా అందుకు ఒక కారణమని దీనిని దృష్టిలోపెట్టుకునే ఎసిఏ గ్రామస్థాయి నుంచి ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలని ముఖ్య సంకల్పంతో ఉందని పేర్కొన్నారు.టాలెంట్ ఉండి ఏ ఒక్క క్రీడాకారుడు తమ ప్రతిభకు అవకాశం లేదని, బాధపడకూడదనే ఉద్దేశంతోనే ఈ సిపిఎల్ ను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సిపిఎల్ ద్వారా ఏపీఎల్,ఐపిఎల్, జాతీయ స్థాయికి ఎదిగే అవకాశాలు ఎక్కువగాఉంటాయని,దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క క్రీడాకారుడు తమ ప్రతిభనునిరూపించుకోవాలన్నారు. అంతేకాక ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఎక్కువమంది ఏపీఎల్, ఐపిఎల్ ఆడాలన్నదే లక్ష్యంగా తాము ముందుకు వెళుతున్నామని సూచించారు.అందులో భాగంగానే త్వరలో అండర్ 16 ప్రత్యక్ష మ్యాచులు కూడా నిర్వహించనున్నట్లు క్రికెట్ విజయ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి రవి,కోశాధికారి గిరి ప్రకాష్,ఉపాధ్యక్షులు శ్రీధర్ కుమార్, శ్రీనివాసమూర్తి,మురళీ యాదవ్,జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్,ఈసీ మెంబర్స్ హరి ప్రసాద్,శివప్రసాద్,పసుపులేటి శివప్రసాద్,జెన్ కిరణ్,రంజి ప్లేయర్ రాకేష్,డిస్ప్లిన్ కమిటీ చైర్మన్ సత్య శ్రీనివాస్,డి.వి రమణ,అధిక సంఖ్యలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్య మహాభాగ్యం..- రెండు కోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంగా యోగాంధ్ర

**- జూన్ 21 వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాలు**
**- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

మంచి ఆరోగ్యానికి మించిన సంపద లేదని.. అందుకే ప్రతిఒక్కరూ యోగాసనాలను అభ్యసిస్తూ ఆరోగ్య మహాభాగ్యాన్ని సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు సూచించారు.యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం విజయవాడ బీఆర్టీఎస్ రోడ్డు సత్యనారాయణపురం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తూ



ప్రజలకు యోగా విశిష్టతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆరోగ్యం గురించి శ్రద్ధ, ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి యోగా నేర్పేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు.

**స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా: ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు**

గౌరవ ప్రధానమంత్రి, గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు రూపాలైన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తోందని, ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన కుటుంబాలు, మన జిల్లా, మన రాష్ట్రం, మన దేశం ఆరోగ్యంగా, సుసంపన్నంగా ఉంటుందని విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఓ మంచి ఆలోచనతో అమలుచేస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నిర్లక్ష్యం చేయకుండా యోగాను ప్రతిఒక్కరూ ఆచరించి.. మరో పదిమంది ఆచరించేలా చేయాలన్నారు. గౌరవ ప్రధాని చొరవ కారణంగా ఈరోజు మన చారిత్రక సంపద అయిన యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని.. దాదాపు 70 శాతం దేశాలు యోగాను అచరిస్తున్నాయని శాసనసభ్యులు ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, విజయవాడ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎల్ లో ఆదిత్య,పాయ్ వైస్రాయ్ జట్లు విజయం..!

ప్రజా భూమి, చంద్రగిరి:(తిరుపతి):

తిరుపతిలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిపిఎల్ -1 లో మొదటి రోజు జరిగిన మ్యాచులలో ఆదిత్య జట్టు పాయ్ వైస్రాయ్ జట్లు విజయం సాధించాయి.

ఉదయం జరిగిన ఇనాగ్రేషన్ మ్యాచ్ ను కమిషనర్ మౌర్య బ్యాటింగ్ చేసి ప్రారంభించారు.

అనంతరం ప్రారంభమైన సిపిఎల్ లో ఆదిత్య టీం వర్సెస్ హైపీరియన్ జట్లు తెలపడగా హై పీరియన్ జట్టు టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన ఆదిత్య జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. బ్యాటింగ్ లో రంజి ప్లేయర్ అభిషేక్ రెడ్డి 50 బంతుల్లో 80 పరుగులతో రాణించాడు.బౌలింగ్ లో డానియల్ దాస్ 3 వికెట్లు తీసుకున్నాడు. అనంతరం 174 పురుగుల విజయలక్ష్మితో బరిలోకి దిగిన హైపీరియన్ జట్టు 16.4 ఓవర్లలో 132 పరుగులు చేసి ఆలౌట్ అయింది బ్యాటింగ్ లో పృథ్వి 35 పరుగులు చేయగా బౌలింగ్లో అనిల్ కుమార్ మూడు వికెట్లు తీసుకున్నారు.దీంతో




ఆదిత్య జట్టు హైపీరియన్ జట్టుపై 41 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్ లో 80 పరుగులు చేసిన అభిషేక్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కైవసం చేసుకున్నాడు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన మ్యాచ్లో పై వైస్రాయ్ వర్సెస్ రాయల్ చాలెంజ్ తిరుచానూరు జట్లు తలపడ్డాయి.టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన పాయ్ వైస్రాయ్ జట్టు నిర్ణీత 18 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. బ్యాటింగ్ లో వాహీద్ భాష 40(20),ధరణి కుమార్ 40(22) పరుగులతో రాణించారు.బౌలింగ్ లో ప్రవీణ్ రాజ్,దీపక్ సాయి చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. 157 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ చాలెంజ్ తిరుచానూరు జట్టు 18 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 116 పరుగులు మాత్రమే చేసింది.దీంతో పాయ్ వైస్రాయ్ జట్టు రాయల్ ఛాలెంజ్ పై 40 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాటింగ్ లో 33 పరుగులు,బౌలింగ్ లో రెండు వికెట్లు తీసిన సూర్య మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకున్నారు.మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులకు పాయి వైస్రాయ్ హోటల్ మదన్మోహన్ రూ. 2,500 నగదు బహుమతిని అందజేశారు.

నేడు సిపిఎల్-1 లో తలపడనున్న జట్లుసిపిఎల్ సీజన్ వన్ లో భాగంగా శనివారం ఉదయం ఆదిత్య లెవన్స్ వర్సెస్ రాయల్ చాలెంజ్ తిరుచానూరు జట్లు తలపడనున్నాయి.అదేవిధంగా మధ్యాహ్నం జరిగే మ్యాచ్ లో హైపీరియన్,స్పార్టన్ వారియర్స్ జట్లు తెలపడతాయి.

# నంబాల కేశవరావు తదితరుల బూటకపు ఎన్కౌంటర్ పై న్యాయవిచారణ జరిపించాలి

ప్రజాభూమి,పెద్దాపురం

చత్తీస్గఢ్ అడవుల్లో ఈనెల 21వ తేదీన మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో పాటు 28 మంది బూటకపు ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దాపురం ఒకటో వార్డు దమ్ము పేటలో 28 మంది అమరుల సంతాప సభను APRCS, ఐఎఫ్టియు పిడిఎస్యు (v)పి ఓడబ్ల్యు(స్త్రీ విముక్తి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. రెండు నిమిషాలు మౌనం పాటించి నిరసన ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కర్నాకుల మాట్లాడుతూ...

అటవీ సంపదను,సహజ వనరులను కార్పొరేట్ కంపెనీలకు దోచి పెట్టడానికే RSS కనుసన్నుల్లో నడిచే హిందూ మతోన్మాద కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో మధ్య భారత అడవుల్లో ఆదివాసులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశ సరిహద్దులో రక్షణగా ఉండే బలగాలను కర్రెగుట్టలకు తరలించి ఆదివాసుల




హననాన్ని ఆయన సిగ్గుచేటుగా అభివర్ణించారు.

మావోయిస్టు పార్టీ శాంతి చర్చలు జరపాలని అనేక మార్లు ప్రకటనలు చేస్తున్నప్పటికీ బిజెపి ప్రభుత్వం నియంతల వ్యవహరిస్తూ కనీసం స్పందించకపోవడం, పొరుగు దేశమైనా పాకిస్తాన్ తో చర్చలకు వెళ్లింది కాని ఈ దేశ పౌరులైనా మావోయిస్టు పార్టీతో చర్చలు జరపడానికి సంకోచించడం శోచనీయమ్నారు. దేశంలో ప్రత్యామ్నాయ శక్తులను లేకుండా చేయడంలో బాగమే ఆపరేషన్ కగార్ అని ఆయన విమర్శించారు. మధ్య భారత అడువుల్లో ఆదివాసుల, మావోయిస్టుల హత్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆపరేషన్ కగార్ ని వెంటనే నిలిపివేసి మావోయిస్టు పార్టీతో తక్షణం చర్చలు జరిపి,అడవుల్లో ఉన్న బలగాలను వెనక్కి రప్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో APRCS జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వి.రాజబాబు, బి.రమేష్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు కె.అంజిబాబు, పిడిఎస్యు (v రాష్ట్ర కార్యదర్శి కె.సతీష్,పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి కన్వీనర్ సంగీత ,దుర్గాదేవి, నాయకులు డి.సురేష్ గ్రామస్థులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677